సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
శనివారం 22 జూన్ 2024 పేజీలు 13

### తెలంగాణ సంస్కృతి-సంప్రదాయాలు ఉట్టిపడేలా

# బోనాల ఉత్సవాలను నిర్వహించాలి

## రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆషాడ మాసంలో వచ్చే నెల రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే బోనాల ఉత్సవాలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాని రాష్ట్ర బి.సి.,రవాణా శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బోనాల జాతర ఉత్సవాలు-2024 హైదరాబాద్ జిల్లా స్థాయి అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్ట మొదటిసారిగా బోనాల ఉత్సవాలను జరుపుకుంటున్నామని, ఈ ఉత్సవాలను గతంలోకంటే మరింత మిగతా 2లో

### తెలంగాణ ప్రజల హృదయాల్లో జయశంకర్ సార్

# ఎప్పటికీ చిరస్మరణీయుడే

## ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి నీ పురస్కరించుకొని శుక్రవారం చంపాపేట డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల సమీపంలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గుండెల్లో ఆయన ఎప్పుడూ నిలిచే ఉంటారన్నారు.తెలంగాణ ఉద్యమం కోసం,ఉద్యమ భావజాల ప్రసరణ కోసం తన జీవితాన్నే అర్పించిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ముదుపు రాజిరెడ్డి, ఉమ మాహేశ్వర్,రవి ముదిరాజ్,రాఘవచారి, శ్రీనాథ్, బొంబాయి, ప్రభాకర్ ,బైగాళ్ల రాము,సతీష్,జంగయ్య,నర్సింహ,కనకేశ్,ఏడ శంకర్, లక్ష్మయ్య, చందు యాదవ్,యాదగిరి,మహేష్,తిరుపతి రెడ్డి,శర్ఫుద్దీన్,మనీ,శివలు పాల్గొన్నారు.

### అనుమతులు లేవు..

# చర్యలు తీసుకోరు?

- కాకతీయ పాఠశాలకు అనుమతి 8వ తరగతి... పదో తరగతికి అడ్మిషన్లు
- మండల విద్యాధికారికి తెలిసినా చర్యలు శూన్యం



హయత్ నగర్, మేజర్ న్యూస్ : విద్యాసంస్థలపై అధికారుల ఆధిపత్యం తగ్గింది.. ఫలితంగా ప్రస్తుతం రాష్ట్రంలోని కార్పొరేట్? విద్యాసంస్థలన్నీ వ్యాపార సంస్థలుగా మారిపోయాయని చెప్పడంలో సందేహం లేదు. పాఠశాలలు నిబంధలకు విరుద్ధంగా నడుస్తున్నట్లు సమాచారం. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనైతే అనుమతిలేని పాఠశాలలు అధికంగా ఉంటాయని విద్యా వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. పాఠశాలకు అనుమతి తీసుకోవాలంటే ఒకటో తరగతి నుంచి ఐదవ తరగతి వరకు, ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు, ఆరు నుంచి పదో తరగతి వరకు, ఎనిమిది నుంచి పదో తరగతి వరకు ఉంటుంది. లేదా ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు ఇలా అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఈ రకంగానే ప్రైవేట్ స్కూళ్లకు పాఠశాల విద్యాశాఖ అనుమతి ఇస్తోంది. కానీ చాలా వరకు స్కూళ్లు మాత్రం దీనికి మిగతా 2లో

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

## పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో స్వచ్ భారత్ అభియాన్ పతాంజలి యోగ సమితి, భారత్ స్వభిమాన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ తో కలిసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ యోగా దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా నిర్వహించి భారతదేశానికి ఒక చారిత్రాత్మకమైన గుర్తింపును తీసుకొచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ గారిదే అని తెలియజేశారు. యోగా వల్ల మానసిక ప్రశాంతత తో పాటు శరీరానికి కావలసిన శ్రమ కూడ లభించి ఆరోగ్యకరంగా ఉంటారని కావున ప్రతి ఒక్కరూ తమ యొక్క జీవన శైలిలో యోగాను చేసి ఆరోగ్యకరంగా ఉండాలని ఈటెల రాజేందర్ అన్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ యోగ అభ్యాసం చేసి ప్రతి ఒక్కరూ రోజు యోగాను వారి దినచర్యలో భాగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ అభియాన్ చైర్మన్ మాధవరం కాంతారావు, మేడ్చల్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కో కన్వీనర్ యంజాల పద్మయ్య, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి,యోగా మాస్టర్ శివుడు, బిజెపి నాయకులు, స్వచ్ భారత్ అభియాన్ మరియు పతాంజలి సంస్థ వారు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సంస్కృతి-సంప్రదాయాలు ఉట్టిపడేలా

# బోనాల ఉత్సవాలను నిర్వహించాలి

**మొదటి పేజి తరువాయి :**అత్యంత వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేస్తుందన్నారు. బోనాల ఉత్సావాల్లో పాల్గొనే భక్తులకు ఏలాంటి లోటు పాట్లు లేకుండా ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను ఎంతో పకడ్బందిగా నిర్వహించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో 2400 అమ్మవారి దేవాలయాలు ఉన్నాయని,అందుకుగాను ఉత్సవాలనుకూడ ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. దేవాలయాలకు ఇచ్చే చెక్కుల పంపిణీకూడ త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని,ఈసారి దేవాలయాలకు ఇచ్చే డబ్బులు పెంచేవిధంగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖగారి ఆధ్వర్యంలో సి.ఎం. ఏ. రేవంత్‌రెడ్డిగారి దృష్టికి తీసుకువెళ్ళినట్లు ఆయన చెప్పారు. హైదరాబాద్ నగరంలోనున్న 28 ముఖ్యమై దేవాలయాలకు ప్రజా ప్రతినిధులు అమ్మవారికి ప్రత్యేకంగా పట్టు వస్త్రాలను సమర్పిస్తారని, మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండడంవల్ల గతంలో కంటే ఏక్కువగా బోనాల ఉత్సవాలను భక్తులు తిలకించేందుకు తగిన అవకాశం ఉందన్నారు. నగరంలో బల్దియా అధికారులు జాగ్రత్తగా ఉండాలని,మంచినీటి విషయంలో ఏలాంటి లోటు లేకుండా చూసుకోవాలని జల మండలి అధికారులను సూచించారు. ప్రధానమైన దేవాల యాలవద్ద హెల్త్ క్యాంపులతోపాటు అంబులెన్స్‌లనుకూడ అందుబాటులో ఉండేవిధంగా చూసుకోవాలని, వాహనాలకు ఏదైనా ఇబ్బందులు కలిగితే,ట్రాఫిక్ సమస్యలు తలె త్తే అవకాశం ఉందని,ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నగరంలో ఉన్న అన్ని దేవాలయ ఉత్సవ కమిటీలతో పాటు రెవెన్యూ,పోలీస్,ఇతర విభాగాల అధికారులు సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. బోనాల ఉత్సవాలను పూర్తి అయ్యేవరకు ఏవరుకూడా నిర్లక్ష్యంగా వ్యవహారించరాదని,అందరు సమన్వ యంతో పనిచేసి,బోనాల ఉత్సవాలను విజయవ ంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి, బల్దియా ఇన్‌ఛార్జ్ కమీషనర్ అమ్రాపాలి,నగర అదనపు సి.పి. విక్రమ్‌సింగ్ మాన్,జిల్లా అదనపు కలెక్టరు పాటిల్ హేమంత్ కేశవ్,డి.ఆర్.ఓ. వెంకటచారితోపాటు వివిధ విభాగాల ఉన్నతా.దికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పీస్ కీపింగ్ మిషన్స్‌లో డిప్లమెంట్‌కోసం నిర్వహించిన ఐటిబిపి పరీక్షలో సత్తా చాటిన తెలంగాణ రాష్ట్ర పోలీసు అధికారులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఈనెల 6వ తేదినుంచి 15వ తేదివరకు న్యూ ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ పీస్ కీపింగ్ మిషన్స్‌లో డిప్లమెంట్ కోసం దేశ వ్యాప్తంగా 225 మంది పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఢిల్లీలోని 22వ బెటాలియన్,ఐ.టి.బి.పి.లో పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షలకు ప్రత్యేకంగా న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం తరపున ఇద్దరు విదేశీ ఆఫీసర్లు విచ్చేసి,వారి సమక్షంలో,225 మంది పోలీసు అధికారులకు ఇంగ్లీష భాషలో ప్రత్యేక పరీక్షలతోపాటు డ్రైవింగ్ పరీక్షలు,ఫైరింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలో మొత్తం 225 మందికిగాను 164 మంది ఉత్తీర్ణులయ్యారు. అయితే ఈ పరీక్షలో కేవలం తెలంగాణ రాష్ట్రంనుంచే ఏకంగా 19 మంది పోలీసు అధికారులు ఉత్తీర్ణులై తెలంగాణ రాష్ట్ర పోలీసుల సత్తాను చాటిచెప్పి,రాష్ట్ర పోలీసు పతకాన్ని ఏగురవేశారు. ఈ పరీక్షలో తెలంగాణ రాష్ట్రంనుంచి 19 మంది పోలీసు అధికారులు ఉత్తీర్ణులు కావడంపట్ల రాష్ట్ర ప్రభుత్వంనుంచి,రాష్ట్ర పోలీసు అధికార,సిబ్బందినుంచి వారు ప్రత్యేకంగా అభినందనల వెల్లువలు అందుకుంటున్నారు. ఈ పరీక్షలో యు.ఎన్.ఓ. పర్యవేక్షణలో ఇండియన్ .పీస్ కీపింగ్ తరపున నగర పోలీస్ కమీషనరేట్‌లోని సి.సి.ఎస్.టీమ్ -5 విభాగంలో ఏ.సి.పి.గా విధులు నిర్వహిస్తున్న కె.ఎం. కిరణ్‌కుమార్,గతంలోకూడ ఆయన ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నప్పుడు యు.ఎన్.ఓ. పర్యవేక్షణలో ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్‌కు ఏంపిక అయి, ప్రపంచంలోని పలు దేశాల్లోని దేశ సరిహద్దు ప్రాంతాలు, ప్రధాన నగరాల్లో శాంతిభద్రతల పరిరక్షణ లో సమర్థవంతమైన విధులు నిర్వహించి,ఆయా దేశాల ముఖ్యనేతల ద్వారా ప్రశంసలు అందుకున్న విషయం నగరవాసులకుందరికి తెలిసిందే. తెలంగాణ నార్కోటిక్ బ్యూరో ఏ.సి.పి.ఆలెక్స్ కమాండర్ నర్సింగ్‌రావు.ఏస్పీ దేవేందర్ సింగ్, నార్కొటెక్ బ్యూరో చల్లా శ్రీధర్,ఎన్‌ఫోర్స్‌మెంట్ విజిలెన్స్ డిఏస్పీ ప్రతాప్,ఏ.సి.పి. జూపల్లి రమేష్,ఏ.సి.పి. మాజీద్‌ఖాన్,కోదాడ డిఏస్పీ శ్రీధర్‌రెడ్డి,ఇన్‌స్పెక్టర్ సురేష్,సి.ఐ.డి. విజయ్‌కుమార్,హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు ఈ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. ఈ పరీక్షలో తెలంగాణ రాష్ట్ర ం తరపున మొట్ట మొదటిసారిగా భారీ సంఖ్యలో ఉత్తీర్ణులు కావడం తెలంగాణ రాష్ట్రానికే ఎంతో గర్వ కారణమని,ఈ పరీక్షలో ఉత్తీర్ణుల యినవారందరు రెండేళ్ళ కాలంలో యు.ఎన్.ఓ. పర్యవేక్షణలో ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్‌ద్వారా యు.ఎన్.ఓ.లో సభ్యత్వం కలిగిన ఏదైన దేశంలో అంతర్గత ఘర్షణలు చెలరేగినప్పుడు, యు.ఎన్.ఓ.ఆదేశాలమేరకు ఆయా దేశాల్లో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు భారత శాంతి పరిరక్షక దళం ( ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్ )విభాగం ఎంతో కీలకమైన బాధ్యతలను నిర్వహించి, అక్కడి దేశాల్లో శాంతిభత్రలను కాపాడి,శాంతియుత వాతావరణంను నెలకొల్పడంలో పీస్ కీపింగ్ ఫోర్స్ తమవంతు కీలక పాత్రను పోషిస్తుంది. ఈ సందర్భంగా సి.సి.ఎస్.టీమ్-5 విభాగం ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ ఈ పరీక్షలో ఉత్తీర్ణులు అయి,మరోసారి భారత ప్రభుత్వంద్వారా యు.ఎన్.ఓ. తరపున ఇండియన్ పీస్ కీపింగ్ ఫోర్స్‌లో పాల్గొని,పలు దేశాల్లో శాంతిభద్ర తలను కాపాడేందుకు ఏంపిక అయినందుకు ఆయన అభిమానులు,పోలీసు విభాగం అధికార,సిబ్బంది ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం

### -మధురానగర్ సంక్షేమ సమితి అధ్యక్షులు సాంబశివరావు -సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: నిత్యం క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందుకోవచ్చని మధురానగర్ కాలనీ సంక్షేమ సమితి అధ్యక్షులు కోడే సాంబశివరావు పేర్కొన్నారు. వెంగళరావునగర్ డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో 10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. కాలనీ సంక్షేమ సమితి సమాజిక భవనం సాగి రామకృష్ణం రాజు హాలులో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కోడే సాంబశివరావు మాట్లాడుతూ క్రమం తప్పకుండా రోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక, మానసిక సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సూచించారు. నేడు ప్రపంచం మొత్తం యోగా గొప్పదనాన్ని గుర్తించాయని, ఇంత విశిష్టత కలిగిన యోగా మనదేశంలోనే ఆవిర్భవించినందుకు మనమంతా గర్వపడాలన్నారు. ఈ సందర్భంగా సామాజిక భవనం హాలులో యోగా సాధకులతో నాగేశ్వరరావు, నరసింహా నాయుడు యోగా గురువులచే ఉదయం 5 : 45 నుంచి 6 : 30 వరకు, తర్వాత సీనియర్



యోగా సాధకులకు యోగా గురువు రాధచే ఉదయం 6 : 30 నుంచి 7 : 00 వరకు యోగా తరగతులు నిర్వహించారు. అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో భాగంగా యోగా గురువులకు సంక్షేమ సమితి కార్యవర్గ సభ్యులు జ్ఞాపికలు అందజేసి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంక్షేమ సమితి ప్రధాన కార్యదర్శి మన్నే కళ్యాణ చక్రవర్తి, కోశాధికారి ఉప్పలయ్య, ఇతర కార్యవర్గ సభ్యులు, మాజీ కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో యోగా సాధకులకు సంక్షేమ సమితి వారు తృణ ధాన్యాలు, క్యారట్ జ్యూస్‌లు అందజేశారు.

### అనుమతులు లేవు..

# చర్యలు తీసుకోరు?

**మొదటి పేజి తరువాయి :**భిన్నంగా కేవలం 1 నుంచి ఏడో తరగతి లేదా ఒకటి నుంచి ఐదవ తరగతి వరకు అనుమతి తీసుకొని పదో తరగతి వరకు నడిపిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఒకటి నుంచి ఏడో తరగతి వరకు అనుమతి తీసుకున్న కొన్ని పాఠశాలలు అనుమతి లేకున్నాగానీ ప్రవేశాలప్పుడు పదో తరగతి వరకు అడ్మిషన్లు తీసుకొని పరీక్షలప్పుడు సమీపంలోని మరో ప్రైవేట్ పాఠశాలతో కుమ్మక్కై దాని తరపున విద్యార్థులను పంపించి పరీక్షలు రాయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇది పాఠశాల విద్యాశాఖ అధికారులకు తెలిసే జరుగుతున్నా.. అధికారులు మాత్రం చూసిచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. హయత్ నగర్ మండలం పరిధిలో ని బి. ఎన్. రెడ్డి లోని కాకతీయ ప్రైవేటు పాఠశాలకు కేవలం ఎనిమిదో తరగతి వరకు అనుమతి ఉంది. పదోతరగతి వరకు ప్రవేశాలు తీసుకుని నడిపిస్తున్నారు. సమీపంలోని మరో ప్రైవేటు పాఠశాలతో లాలూచీ పడి దాని తరఫున విద్యార్థులను పంపించి పరీక్షలు రాయిస్తున్నారు. దీన్ని విద్యాశాఖాధికారులు పట్టించుకోవడం లేదు. పాఠశాలలకూ అనుమతులు లేవని విద్యాశాఖాధికారులే చెబుతున్నారు. ఒకరకంగా చెప్పాలంటే అధికారుల వద్ద దీనికి సంబంధించిన పూర్తి స్థాయి సమాచారం లేనట్లుగా తెలుస్తోంది. అసలు గుర్తింపు పాఠశాలలు ఎన్ని ఉంటాయనే సమాచారాన్ని అధికారులు వెల్లడించడంలేదు. మరోవైపు గుర్తింపు లేకున్నాగానీ ఇష్టారాజ్యంగా స్కూల్ యాజమాన్యాలు ఫీజులు వసూలు చేస్తున్నాయి. మరోవైపు అధికారులు తనిఖీలకు వెళ్లినసమయంలో అన్ని రకాల ధ్రువపత్రాలను సమర్పించినట్లుగా చూపిస్తున్నారు. ట్రాఫిక్, అగ్నిమాపక శాఖ వంటి అనుమతుల్లేకుండానే నడిపిస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు హడావుడి చేస్తున్న అధికారులు%ొ %సరైన మౌలిక వసతులు, ఆటస్థలం, ఫైర్ సేఫ్టీ వంటివి లేని బడులకు పాఠశాల విద్యాశాఖ అనుమతులు ఇవ్వకపోవడంతో కొన్ని ప్రైవేట్ స్కూల్స్ అనుమతి లేకుండానే వీటిని నిర్వహిస్తున్నాయి. ప్రవేశాల సమయంలో అనుమతి ఉన్నట్లుగా, పరీక్షలప్పుడు మాత్రం అనుమతి ఉన్న వేరే స్కూల్ నుంచి పరీక్షలు రాయిస్తున్నారు. అయితే పాఠశాలల అనుమతి, స్కూళ్ల వివరాలన్నీ తెలియని తల్లిదండ్రులు తమ పిల్లలను అనుమతి లేని స్కూళ్లో చేర్పించేస్తున్నారు. అయితే దీనిపై కొన్నేళ్లుగా వివిధ వర్గాల నుంచి అనేక ఫిర్యాదులు అధికారులకు అందుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతి లేని పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.

## రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధిగా రంగుల శంకర్ నేత



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధిగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌కు చెందిన రంగుల శంకర్‌నేత నియామకం అయ్యారు. శుక్రవారం రాష్ట్ర కార్యలయంలో రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నదనం దివాకర్‌లు నూతనంగా రాష్ట్ర ఓబిసి మోర్చ అధికార ప్రతినిధిగా నియమితులైన రంగుల శంకుర్‌కు నియామక పత్రం అందజేశారు. రంగుల శంకర్‌కు పార్టీ రాష్ట్ర నాయకులు అభినంధనలు తెలిపారు. ఈసదర్భంగా ఆయన మాట్లాడుతూ...వెనకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతం చేయడంతో పాటు, ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. తనపట్ల నమ్మకం ఉంచి ఈబాధ్యత అప్పగించిన పెద్దలు, పదవి వచ్చేల సహకరించిన బీజేపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జాతీయ ఓబీసీ మోర్చ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మన్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేంధర్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, జిల్లా అధ్యక్షులు పటోల్ల విక్రంరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు



## 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలను ఘనంగా నిర్వహించిన యాడ్ లైప్, ప్రత్యామ్నాయ వైద్య విభాగం



సోమాజిగూడ/మేజర్ న్యూస్:10 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ వారి ప్రత్యామ్నాయ ఆరోగ్య విభాగం యాడ్ లైప్ కు చెందిన యోగా విభాగం వారి ఆద్యర్యంలో ప్రత్యేక యోగా శిబిరాన్ని నిర్వహించారు. శుక్రవారం 21 జూన్ 2024 ఉదయం 7 గంటలకు హాస్పిటల్ ఆవరణలో నిర్వహించిన ఈ ప్రత్యేక యోగా శిబిరంలో హాస్పిటల్ కు చెందిన వైద్యులు, నర్సింగ్ మరియు పారా మెడికల్ సిబ్బంది, నర్సింగ్ విద్యార్థిలు మరియు విద్యార్థిణులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని యాడ్ లైఫ్ కు చెందిన నేచురోపతి వైద్యులు డా. ఉదయ కుమార్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డా. జెయస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. కె కృష్ణయ్య, సి.ఈ . డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ముందుగా డా. కె కృష్ణయ్య మాట్లాడుతూ శరీరాన్ని పటిష్టంగా ఉంచుకోవడానికి సరైన వ్యాయామం ఎంతో అవసరమని చెప్పారు. యోగాసనాల ద్వారా శారీరక ఆరోగ్యమే కాకుండా మానసిక ఆరోగ్యం కూడా మెరుగవుతుందని వివరించారు. అనంతరం శ్రీ జె యస్ ఆర్ ప్రసాద్, ట్రస్టు బోర్డు సభ్యులు మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా చేసినట్లయితే శరీరాన్ని, మేదడును చురుకుగా ఉంచుకోవచ్చని సూచించారు. క్రమం తప్పకుండా యోగాసనాలు వేయడం వలన ఎన్నో అనారోగ్య సమస్యలు దరి చేయకుండా చూసుకోవచ్చని చెప్పారు. నేడు యోగా అంతర్జాతీయంగా ప్రాచుర్యం పొందుతోందని లక్షలాది మంది యోగాభ్యాసం చేస్తున్నారని వివరిస్తూ భారత దేశ ప్రజలు ముఖ్యంగా యువతీ, యువకులు యోగా ను నిరంతరం ప్రాక్టీసు చేయాలని పిలుపునిచ్చారు.ఈ శిబిరంలో యాడ్ లైప్ యోగా విభాగానికి చెందిన యోగా టీచర్లు శివ ప్రసాద్ మరియు స్వప్న లు కార్యక్రమానిక హాజరైన వారిచే పలు రకములైన యోగాసనాలు వేయించారు. అంతే గాకుండా వారికి ప్రతి ఆసనం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ దానిని ఎలా పాటించాలనే అంశంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

## క్షత్రియ యూత్ ఫెడరేషన్ సంస్థ ఎల్లప్పుడూ సహాయ సహకారాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :అల్లూరి సీతారామరాజు గారు పేరు మీద క్షత్రియ యూత్ ఫెడరేషన్ హైదరాబాద్ లో ప్రతీ సంవత్సరం వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని ఆ సంస్థ యూత్ సభ్యులు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమాల్లో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఫిబ్రవరి - మార్చి నెలలో ఎగ్జామ్ కిట్స్ ని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేస్తున్న సందర్భం లో హైదర్ నగర్ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ తమ స్కూల్ కి కుర్చీల అవసరం ఉంది అన కేవైఎఫ్ వారికి తెలియజేశారు. శుక్రవారం కేవైఎఫ్ వారు ఆ స్కూల్ కి అవసరమైన కుర్చీలు తొందరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం వారు తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ కి వెళ్లి వాళ్ళకి అవసరమైన కుర్చీలు అందజేశారు. అదేవిధంగా ఆ స్కూల్ కి ఏ విధమైన సహాయ సహకారాలు కావాల్సి వచ్చినా కేవైఎఫ్ సంస్థను సంప్రదించవచ్చని అన్నారు. కేవైఎఫ్ చేస్తున్న సేవా కార్యక్రమాలకు స్కూల్ ప్రిన్సిపాల్ తో పాటు మేనేజ్మెంట్ కెవైఎఫ్ టీం ను అభినందించారు.

# యోగాతో ఆరోగ్యం పదిలం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని కోఠి లోని రీజనల్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ ట్రైనింగ్ సెంటర్లో యోగ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనోజ్ రెడ్డి యోగాసనాలపై వివరణ ఇచ్చారు. యోగం అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని.. శ్వాస వ్యాయామాలతో కూడుకొని ,మనుషులలో ఉన్న ఒత్తిడిని ఆందోళనను తగ్గించి వారిని నిరాశ, నిస్త్రులనుంచి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తే ఆరోగ్యకరమైన, ఆనందకరమైన జీవితాన్ని పొందవచ్చు అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ యోగా ప్రాధాన్యతను గుర్తించి అంతర్జాతీయంగా జూన్ 21న యోగా దినోత్సవం ను జరుపుకోవాలని ప్రకటించారు. ఈ రోజున ప్రపంచవ్యాప్తంగా యోగాపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా జరుపుకుంటారని చెప్పారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ లోని డాక్టర్లు, ఏఎన్ఎం, నర్సులు, సూపర్వైజర్లు యోగాసనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్, హెల్త్ సూపర్వైజర్ నర్సు బాయ్ తదితరులు పాల్గొన్నారు.

# అలైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిల్లర్స్ పబ్లిక్ ఆఫర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : అలైడ్ బ్లెండర్స్ అండ్ డిస్టిల్లర్స్ అనేది విస్కీ, బ్రాందీ, రమ్, వోడ్కా మరియు జిన్ వంటి ఐదు ప్రధాన కేటగిరీలను కలిగి ఉన్న ఉత్పత్తి శ్రేణిని కలిగి ఉన్న అతిపెద్ద భారతీయ యాజమాన్యంలోని భారతీయ నిర్మిత విదేశీ మద్యం కంపెనీ. తన తొలి ప్రారంభ పబ్లిక్ ఆఫర్‌కు ప్రతి ఈక్విటీ షేరు ముఖ విలువ 2/- రూపాయలకి కి 267/- రూపాయల నుండి 281/- రూపాయల వరకు ధరను నిర్ణయించింది. కంపెనీ యొక్క ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ చందా కోసం జూన్ 25, 2024 మంగళవారం తెరవబడుతుంది మరియు జూన్ 27, 2024 గురువారం ముగుస్తుంది. పెట్టుబడిదారులు కనీసం 53 ఈక్విటీ షేర్‌లు మరియు మల్టిపుల్‌లలో వేలం వేయవచ్చు ఆ తర్వాత 53 ఈక్విటీ షేర్లు. ఐ పీ ఓ లో రూ. 1,000 కోట్ల వరకు తాజా ఇష్యూ మరియు ప్రమోటర్ల ద్వారా రూ. 500 కోట్ల వరకు ఆఫర్ ఫర్ సేల్ ఉంటుంది.తాజా ఇష్యూ ద్వారా వచ్చిన ఆదాయం కంపెనీ మరియు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం పొందిన కొన్ని బకాయి రుణాలలో కొంత భాగాన్ని ముందస్తు చెల్లింపు లేదా షెడ్యూల్ చేసిన రీ-పేమెంట్ కోసం రూ.720 కోట్ల మేరకు వినియోగించబడుతుంది. ముంబయికి చెందిన కంపెనీ భారతదేశంలో మూడవ అతిపెద్ద కంపెనీ, ఆర్థిక 2014 మరియు ఆర్థిక 2022 మధ్య వార్షిక అమ్మకాల వాల్యూమ్‌ల పరంగా మరియు పాన్-ఇండియా అమ్మకాలు మరియు పంపిణీ పాదముద్ర కలిగిన భారతదేశంలోని ఏకైక నాలుగు స్పిరిట్స్ కంపెనీలలో ఇది ఒకటి. యొక్క ప్రముఖ ఎగుమతిదారు, 2023 ఆర్థిక సంవత్సరానికి భారతీయ విస్కీ మార్కెట్‌లో 11.8 శాతం మార్కెట్ వాటాతో అంచనా వేయబడింది. కంపెనీ 1988లో ఫ్లాగ్‌షిప్ బ్రాండ్, ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీని ప్రారంభించడంతో తన ప్రయాణాన్ని ప్రారంభించింది, ఇది మాస్ ప్రీమియం విస్కీ విభాగంలోకి వారి ప్రవేశాన్ని సూచిస్తుంది. 2016 నుండి 2019 వరకు, ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ వార్షిక అమ్మకాల వాల్యూమ్‌ల పరంగా ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా అమ్ముడైన విస్కీ బ్రాండ్‌లలో ఒకటి. సంవత్సరాలుగా, వివిధ వర్గాలు మరియు విభాగాలలో ఉత్పత్తులను విస్తరించింది మరియు పరిచయం చేసింది. డిసెంబర్ 31, 2023 నాటికి, వారి ఉత్పత్తి పోర్ట్‌ఫోలియో విస్కీ, బ్రాందీ, రమ్ మరియు వోడ్కాలో 16 ప్రధాన బ్రాండ్‌ల ని కలిగి ఉంది. ఆఫీసర్స్ ఛాయిస్ విస్కీ, స్టెర్లింగ్ రిజర్వ్, విస్కీ మరియు ఆఫీసర్స్ ఛాయిస్ బ్లూలను కలిగి ఉన్న %సాదీణ%ల బ్రాండ్‌లు 'మిలియనీర్ బ్రాండ్‌లు' లేదా బ్రాండ్‌లు ఒక సంవత్సరంలో మిలియన్ 9-లీటర్ కేసులను విక్రయించాయి మార్చి 31, 2023 నాటికి, వారి ఉత్పత్తులు భారతదేశంలోని 30 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో 79,329 రిటైల్ అవుట్‌లెట్‌లలో రిటైల్ చేయబడ్డాయి.ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ మరియు ఐటిఐ క్యాపిటల్ లిమిటెడ్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌లు మరియు లింక్ ఇన్‌టైమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆఫర్‌కు రిజిస్ట్రార్‌గా ఉన్నాయి. ఈక్విటీ షేర్లను బిఎస్ఇ మరియు ఎన్ఎస్ఇలో లిస్ట్ చేయాలని ప్రతిపాదించారు. ఆఫర్ బుక్ బిల్డింగ్ ప్రాసెస్ ద్వారా చేయబడుతుంది, ఇందులో ఆఫర్‌లో 50శాతం కంటే ఎక్కువ అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారులకు కేటాయింపు కోసం అందుబాటులో ఉంటుంది, నికర ఆఫర్‌లో 15శాతంకంటే తక్కువ కాకుండా నాన్-ఇన్‌స్టిట్యూషనల్ బిడ్డర్‌లకు కేటాయింపు కోసం అందుబాటులో ఉంటుంది మరియు రిటైల్ వ్యక్తిగత బిడ్డర్‌లకు కేటాయింపు కోసం ఆఫర్‌లో 35శాతం కంటే తక్కువ కాదు.

## ప్రభుత్వ డాక్టర్ల బదిలీలు నిష్పక్షపాతంగా జరపాలి

### భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వలిగి ప్రభాకర్ డిమాండ్



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డాక్టర్లకు ప్రతి సంవత్సరం నిష్పక్షపాతంగా డీఎంఈ నేతృత్వంలో జనరల్ బదిలీలు జరపాలని భారత్ ముక్తి మోర్చా తెలంగాణ అధ్యక్షులు వలిగి ప్రభాకర్ ఎరుకుల రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వం డాక్టర్లను జనరల్ బదిలీలను జరుపుతామన్న ఈ ప్రకటనతో తెలంగాణలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని బోధన, బోధనేతర డాక్టర్స్ సంతోషం వ్యక్తం చేశారు. కానీ డీఎంఈ కనీసం మెడికల్ డాక్టర్స్ రెండు సం.ల సర్వీస్ పూర్తి చేయాలి లేదా ఐదు సం.ల మించి ఉండకూడదనే నిబంధనను అనుసరించాలన్నారు. ఎలాంటి రాజకీయ ప్రలోభాలకు లోనుకాకుండా రెండు, ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి డాక్టర్ కు బదిలీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలలో, హాస్పిటళ్లలో బోధన, బోధనేతర డాక్టర్లు 10, 15, 20 సం.ల సర్వీస్ ఉన్న ప్రతి డాక్టర్ ని బదిలీ చేయాలని, నూతనంగా ఏర్పడిన ప్రతి మెడికల్ కాలేజీకి సీనియర్ డాక్టర్లను, బోధన సిబ్బందిని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. కొంతమంది ప్రభుత్వ డాక్టర్లు వైద్య వృత్తిలో కొనసాగుతూ స్కిల్డ్ డాక్టర్స్ అని అన్ స్కిల్డ్ డాక్టర్స్ అనే మాటలు మాట్లాడుతున్నారని, అలాంటప్పుడు ప్రభుత్వమే స్కిల్డ్ డాక్టర్స్ ను తయారు చేయాలని, పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీట్లను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందు నాయక్, దేవరాయ సాయిలు, వలుగుమాను బలరాం, వజ్జగిరి అంజయ్య, మానుపాటి కృష్ణ, ఎం.దాసు, కట్ట విజయకుమార్ పాల్గొన్నారు.

## ఆల్వాల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జయశంకర్ సార్ వర్ధంతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో స్వర్గీయ ప్రొ. జయశంకర్ సార్ వర్ధంతిని స్థానిక కాంగ్రెస్ నాయకులు తోట లక్ష్మి కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆల్వాల్ మీ. సేవ కూడలి జె. ఏ. సి. వద్ద ఉన్న జయ శంకర్ సార్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లార్పించారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షను తెలంగాణ ప్రజల్లో రగిల్చి ఉద్యమానికి ఊపిరులుడిన గొప్ప వ్యక్తి జయ శంకర్ సార్ అని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర్ రావు, ఉదయ్, ప్రవీణ్, మధుసూదన్, బబితా, కవిత, శశికల, లు నివాళులార్పించిన వారిలో ఉన్నారు.

## తోట గోపాల్ రెడ్డిని పరామర్శించిన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ రైతు సహకార సంఘం చైమెన్ తోట గోపాల్ రెడ్డి, సుజాత దంపతులను వారి నివాసం లో శుక్రవారం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. తోట గోపాలరెడ్డి ఇటీవల అస్వస్తత కు గురి అయ్యారని తెలిసి వారి ఆరోగ్యం గూర్చి అడిగి తెలుసుకున్నారు. తోట గోపాల్ రెడ్డి దంపతులు ఈటలను షాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయబ వెంట మేడ్చల్ జిల్లా కార్యదర్శి చింతల మాణిక్యం రెడ్డి, తోట లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# యోగాతోనే ఆరోగ్యం సాధ్యం

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్న డైరెక్టర్ జి. రామేశ్వరరావు

## యోగసాధన ద్వారానే ఆరోగ్యమే మహాభాగ్యమవుతుంది



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో జూన్ 21 శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈఎస్సిఐ డైరెక్టర్ డాక్టర్ జి .రామేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం గచ్చిబౌలిలోని కాలేజీ ఆవరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవన్ని పురస్కరించుకొని డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలకు యోగాన్ని పరిచయం చేసింది భారతదేశమే అన్నారు. గత తొమ్మిదేళ్లుగా యోగా దినోత్సవాన్ని తమ కాలేజీలో నిర్వహిస్తున్నామని ఈ ఏడాది యోగ థీమ్ "యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ" అంటే సంఘంలోని ప్రతి వ్యక్తి యోగాసనాలు చేయడం వలన సమాజంలోని అందరి ఆరోగ్యాలు బాగా వుంటాయని, ఆరోగ్య ప్రదాత సూర్యుడికి ప్రణమిల్లుతూ చేసే ప్రతి యోగ ప్రక్రియ శరీరంలోని ప్రతి కణానికి చేరి మనిషిని ఆరోగ్యవంతుడిని చేస్తుందని, వారిలో ఎలాంటి శారీరక, మానసిక ఒత్తిడి సమస్యలుండవని, ఆధ్యాత్మికత చింతన మనిషిలో పెరుగుతుందన్నారు. మనిషి తమ ఫిట్ నెస్ పెంచుకోవడంలో యోగ బాగా ఉపయోగ పడుతుందని, మనసుకు శరీరానికి మధ్య ఉన్న సంబంధాన్ని యోగా తెలుపుతుందన్నారు. యోగాగురువు మర్రి రామమోహన్ మాట్లాడుతూ.. యోగాలో సుమారు 173 ప్రక్రియలు ఉన్నాయన్నారు. పూర్వ కాలంలో యోగ సాధన ద్వారా మనిషి బలంగా పుష్టిగా ఆరోగ్య%శీ%గా గొప్ప తేజస్సుతో, అనంతమైన తెలివి తేటలతో ఉండేవారని, యోగ విద్య ద్వారా ఒక శాసించే శక్తి వారికి ఉండేదన్నారు. శ్వాస ద్వారా ధ్యాసను కంట్రోల్ చేసినపుడు మనిషి ఒక అద్భుతాన్ని సృష్టించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా యోగాలో పాల్గొన్నవారికి సూర్యనమస్కారాలతో పాటుగా, వజ్రాసనం, ముక్తాసనం, ధనురాసనం, భుజంగాసనం, శీర్షాసనం, పద్మాసనం అనులోమ విలోమ తదితర ఎన్నో రకాలైన యోగ ప్రక్రియలను నేర్పించారు. సృష్టిలో ఒక కుక్క నిముషానికి 20 నుండి 30 సార్లు శ్వాస తీసుకుంటుందని, దాని సగటు జీవిత వయసు 7 నుండి 10ఏళ్ళుంటే, 10 నుండి 12 సార్లు శ్వాస తీసుకునే ఏనుగు ఎక్కువ ఏళ్ళుంటుందని, నిముషానికి 4 సార్లు మాత్రమే శ్వాస తీసుకునే తాబేలు వంద ఏళ్లకు పైగా జీవిస్తుందని, 20 సార్లు శ్వాస తీసుకునే మనిషి జీవిత వయసు కూడా తక్కువగా ఉంటుందని, శ్వాస మీద ధ్యాసతో శ్వాసను కంట్రోల్ చేసుకునే వ్యక్తి ఆరోగ్య%శీ% గా ఉండటంతో పాటుగా ఎక్కువ కాలం జీవిస్తాడని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న కాలేజీ చీఫ్ ఎస్. లక్ష్మి కాంత రావు యోగ నిర్వహించిన రామ మోహన్ గారికి ధన్యవాదాలు తెలిపారు. పలువురు ఫ్యాకల్టీ సభ్యులు, వివిధ రాష్ట్రాల నుండి ట్రైనింగ్ కోసం కాలేజీకి వచ్చిన అభ్యర్థులు,కాలేజ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఐజెయు రాష్ట్ర కార్యదర్శిగా యాదగిరి ఎన్నిక

## యాదగిరికి జర్నలిస్టుల, ప్రముఖుల ప్రశంస



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీకి చెందిన అలియాబాద్ శివాజీనగర్ నివాసి, సీనియర్ జర్నలిస్టు వరకాల యాదగిరి ఇండియన్ జర్నలిస్ట్ యూనియ న్ (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యాదగిరి ఐజేయూ రాష్ట్ర కార్యర్శిగా ఎన్నికవటం పట్ల పలువురు జర్నలిస్టులు, రాజకీయ పార్టీల నేతలు, ఆలయాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజె) రాష్ట్ర తృాఎతీయ మహాసభలలో ఈ ఎన్నిక జరిగింది. పత్రికా రంగంలో, జర్నలిస్టుల సంఘాల నేతగా అపారమైన అనుభవం కలిగిన యాదగిరి ఐజెయు రాష్ట్ర కార్యదర్శిగా దేశవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలు, న్యాయ పరమైన హక్కులపై విజయం సాధించగలరన్న ఆశాభావాన్ని పలువురు జర్నలిస్టులు వ్యక్తం చేశారు. ఐజెయు రాష్ట్ర కార్యదర్శి యాదగిరికి అభినందనలు తెలిపిన వారిలో హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స (హెచ్ఎయుజె) సంయుక్త కార్యదర్శి, హైదరాబాద్ పాతనగర జర్నలిస్టుల సంఘం ప్రధాన కార్యదర్శి బి. భరతాచారి, హెచ్ఐయుజె, పాతనగర జర్నలిస్టుల సంఘం కోశాధికారి కల్వగూరి శ్రావణ్ కుమార్, హెచ్ఎయుజె ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం. అమరేశ్వర్రెడ్డి, జర్నలిస్టులు బి. ఐలేష్, ఎన్. జగన్, సయ్యద్ నిసార్ అహ్మద్, నేతలు, ఆలయాల ప్రతినిధులు డాక్టర్ ఆవుల భరత్ ప్రకాష్, పేరోజి మహేశ్వర్, తిరుపతి నర్సింగ్గారావు, జె. మధుసూదన్ గౌడ్, పోసాని సురేందర్ ముదిరాజ్, వై. నరేష్, కాశమోని శ్యాగ్రమావు ముదిరాజ్, కె.వెంకటేష్, ప్రమోద్రెడ్డి, బి.లేనిన్బాబు తదితరులున్నారు.

# దివంగత ప్రొ. జయశంకర్ సార్ ఆశయాలకనుగుణంగా ముందుకు సాగుదాం

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి - ఆల్వాల్ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జయశంకర్ వర్ధంతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తనజీవితాన్ని త్యాగం చేసిన స్వర్గీయ ప్రొ. జయశంకర్ సార్ ఆశాయాలకు అనుగుణంగా ముందుకు సాగుదాం అని మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన జయశంకర్ సార్ వర్ధంతి ని పురస్కరించుకొని ఆల్వాల్ బి. ఆర్. ఎస్. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఆల్వాల్ మీ. సేవ., కూడలి జె. ఏ. సి. వద్ద ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి ఆల్వాల్ వెన్కటాపురం డివిజన్ ల కార్పొరేటర్లు చింతల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ లు, ఇతర బి. ఆర్. ఎస్ స్థానిక నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల దోపిడీ నుండి తెలంగాణాను కాపాడుకోవాలంటే తలంగాణా ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రం గా సాధించుకోవడం ఒక్కటే మార్గమని నమ్మి, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో తనజీవితాన్ని త్యాగం చేసినా మహనీయుడు జయ శంకర్ సార్ అని కొనియాడారు. కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్, శోభన్ బాబు, మల్లేష్ గౌడ్, నార్ల సురేష్, వినస్ రాజు, హన్మంతు, రాజు, గిరి, సరితా, రమేష్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జయ శంకర్ వర్ధంతి వేడుకలు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : జయశంకర్ 14 వ వర్ధంతి సందర్భంగా ఎల్ బి నగర్ చౌరస్తా వద్ద కార్మిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సల్వాచారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధించే వరకు అహర్నిశలు తెలంగాణ కోసం కొట్లాడిన మహాత్మా తెలంగాణ ఆచార్య జయశంకర్ సార్ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు కొనసాగించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు .అలాగే ఉద్యమ ఆకాంక్షల మేరకే తెలంగాణ ఏర్పడిందని ఉద్యమకారులను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘంసంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ నరేందర్ గౌడ్ విష్ణు చారి,రాజు, గోపాలు నియోజకవర్గ అధ్యక్షులు పర్వతం శ్రీనివాస చారి , నిరంజన్ , యాదగిరి, కొడిపక నారాయణ, నరేష్ గుప్త, శ్రీధర్ చింతల రజినీకాంత్ గారు మరియు వివిధ సంఘాల పెద్దలు పాల్గొన్నారు.

# బైక్‌రేసింగ్‌లకు పాల్పడి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు

## మాదాపూర్ ఏసీపీ సీహెచ్ శ్రీకాంత్

రాయదుర్గం,మేజర్ న్యూస్ : రాత్రవేళ్లల్లో ఐటీ రహదారులపై భయంకరమైన శబ్దాలతో బైక్రేసింగ్లకు పాల్పడి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మాదాపూర్ ఏసీపీ సీహెచ్.శ్రీకాంత్ హెచ్చరించారు. శుక్రవారం రాయదుర్గం పోలీస్స్టేషన్లో ఆయన ఇన్స్పెక్టర్ వెంకన్నతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రహదారులపై బైక్ రేసింగులకు పాల్పడడం, మితిమీరిన వేగం, భారీ శబ్దకాలుష్యంతో విన్యాసాలు చేస్తే సహించేది లేదన్నారు. సదరు వాహనదారులపై చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా రాత్ర 12 గంటలు దాటిన తర్వాత కొందరు యువకులు గ్రూపులుగా ఏర్పడి నిత్యం రేసింగులకు పాల్పడుతూ ఇతరులకు ఇబ్బందులు గురిచేస్తున్నారని తమ దృాఎష్టికి వచ్చిందని పేర్కొన్నారు.రాత్రివేళ్లల్లో ఐటీ రహదారులపై



భయంకరమైన శబ్దాలతో బైక్రేసింగ్లకు పాల్పడి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మాదాపూర్ ఏసీపీ సీహెచ్.శ్రీకాంత్ హెచ్చరించారు.



శుక్రవారం రాయదుర్గం పోలీస్స్టేషన్లో ఆయన ఇన్స్పెక్టర్ వెంకన్నతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. రహదారులపై బైక్ రేసింగులకు పాల్పడడం, మితిమీరిన వేగం, భారీ శబ్దకాలుష్యంతో విన్యాసాలు చేస్తే సహించేది లేదన్నారు. సదరు వాహనదారులపై చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా రాత్ర 12 గంటలు దాటిన తర్వాత కొందరు యువకులు గ్రూపులుగా ఏర్పడి నిత్యం రేసింగులకు పాల్పడుతూ ఇతరులకు ఇబ్బందులు గురిచేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.



గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి జన్మదిన సందర్భంగా శుక్రవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో –బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి మరియు మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహా రెడ్డి లు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు...... **కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్....**

# ఆల్వాల్‌లో ఘనంగా దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి

## హాజరైన మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్





ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ లో జె. ఏ. సి., వేదికవద్ద స్థానిక బి. జె. పి.మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి చింతల మాణిక్య రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ ప్రొ. జయ శంకర్ సార్ 13వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. ఆల్వాల్ మీ. సేవ, జె. ఏ. సి., వేదిక వద్ద ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి స్థానిక బి. జె. పి. నాయలతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులార్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రొ. జయశంకర్ ఉన్నంత చదువులు చదివి అధ్యాపాక వృత్తి లో పని చేస్తూనే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అనేక రకాలుగా తెలంగాణ ప్రాంత ఉద్యోగులను వివక్షకు గురించేయ్యడాన్ని జీర్ణించుకోలేకపోయారు. నీళ్లు, నిధులు, నియామాకాల్లో ఆంధ్రులు చేస్తున్న దోపిడీని కళ్ళారా చూచి చలించి పోయారు. ఈ వివక్ష, ఈ దోపిడీ ఆగిపోయి తెలంగాణ ప్రాంతానికి న్యాయం జరుగలంటే తెలంగాణ ప్రాంతం ఆంధ్ర నుండి విడిపోయి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే తప్ప ఈ ఆంధ్రుల దోపిడీని ఆపలేమాన్నారు. అయితే తెలంగాణాను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాలని మొదటి దశ పోరాటం లో ఎందరో అమరులయ్యారు. ఆ తర్వాత చెన్నా రెడ్డి , ఇందిరాగాంధీ పాలనలో అంచివేయబడింది. ఆ తర్వాత విశ్వ విద్యాలయం లో ప్రొఫెసర్ గా కొనసాగుతూనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవశ్య కతను తన రచనల ద్వారా విద్యార్థుల్లో, ఉద్యోగుల్లో, విజ్ఞాన సంపన్నులైన అందరి లో ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష బీజాల్ని నాటగాలిగారన్నారు.. ఈ క్రమంలో మలిదశ ఉద్యమానికి ఊపిరులూది కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు ను ఉద్యమ సారిదిగా ఎంచి, ఇంకా ఎందరో మేధావులు, సామాజిక వేత్తలు, విద్యావేత్తలు, ప్రజాసంఘాల ప్రతినిధులను ఉద్యమం వైపు మల్లించారన్నారు. విద్యార్థుల భాగస్వామ్యం తో ఉద్యమం ఉవెత్తున లేచింది. సబండ వర్గాలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, కవులు కళా కారులు, కదం తొక్కారు. ఎట్టకేలకు ఢిల్లీ పార్లమెంతులో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం బిల్లు ప్రవేశ పెట్టకముందే, బిల్లు పాసై తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును కళ్ళారా చూడకముందే, చిరకాల స్వప్నం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాడాల్లన్న తన కల నెరవేరాకముందే కళ్ళుమూయడం జరిగిందన్నారు న్నారు. ఆయన నెత్రుత్వం లో తెలంగాణ ఉద్యమంలో అందరం ఉద్యమకారులు గా అలుపెరుగని పోరాటం తో వచ్చింది తెలంగాణ, విద్యార్థుల భలిడానాలతో ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. వచ్చిన తెలంగాణ పునరనిర్మాణం ఎలా జరుగలన్న విషయం పై కూడా ఎన్నో పుస్తకాలు రాశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమాని మూల సిద్దాంత కర్త జయశంకర్ ఆశయా లను సాధించేందుకు అందరు కంకణ బద్దులవ్వాలని, తెలంగాణ జాతి యావత్తు సార్ సేవలను, ఆయన ఆశయల్ని మరువద్దని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లోజే. ఏ. సి. సురేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణా రెడ్డి, అజయ్ రెడ్డి,శేఖర్, ఉదయ్, మహిపాల్ రెడ్డి, దినకర్,రాజిరెడ్డి,చౌహన్, అనిల్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# ఎల్బీ స్టేడియంలో ప్రారంభమైన ఇంటర్ రీజినల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ - 2024







హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సదరన్ రీజియన్ 1, ఇంటర్ రీజనల్ టేబుల్ టెన్నిస్ - 2024 టోర్నమెంట్ ఎల్బీ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలు ఈనెల 21 నుంచి 23 వరకు మూడు రోజులు జరగనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న దక్షిణ మండలం 1, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజేష్ శ్రీవాత్సవ జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి వరుణ్ణి జైస్వాల్, తెలంగాణ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కేకే మహేశ్వర్, పవర్ గ్రిడ్ చీఫ్ జనరల్ మేనేజర్స్ అఖిలేష్ పాఠక్, అరుణ్ కుమార్ లతో కలిసి ముఖ్య అతిథి రాజేష్ శ్రీవత్సవ మాట్లాడారు.. క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికారు. హైదరాబాదులో ఈ టోర్నీని నిర్వహించాలన్న తమ అభ్యర్థిత్వాన్ని అంగీకరించినందుకు టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ కు, గౌరవ అతిధి వరుణ్ణి జైస్వాల్ కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం గౌరవ అతిధి వరుణ్ణి జైస్వాల్ మాట్లాడుతూ... ఫలితం కంటే ఆటలో పాల్గొనడం ముఖ్యమన్నారు. క్రీడా స్ఫూర్తితో టోర్నమెంట్ ఆడాలని క్రీడాకారులకు విజ్ఞప్తి చేశారు. చివరగా క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ చేసి అతిథులకు గౌరవ వందనాన్ని అందజేశారు. క్రీడా ప్రతిజ్ఞతో క్రీడా స్ఫూర్తిని చాటుతామని వెల్లడించారు. ఈ టోర్నీలో పురుషుల మహిళల సింగిల్స్ ,పురుషుల మహిళల డబుల్స్, టీం ఈవెంట్లో మెన్ మరియు ఉమెన్ విభాగాల్లో 6 మంది సభ్యులతో కూడిన మొత్తం 10 జట్లు, ఐదు మహిళా జట్లు పాల్గొంటున్నాయని ప్రకటించారు. ఈ పోటీలలో కార్పొరేట్ సెంటర్, నార్త్ రీజియన్ 1, నార్త్ రీజియన్ 2, నార్త్ ఈస్ట్రన్ రీజియన్, ఈస్ట్ రీజియన్ 1 , ఈస్ట్ రీజియన్ 2, వెస్ట్ రీజియన్ 1, వెస్ట్ రీజియన్ 2, సౌత్ రీజియన్ 1%ఒ%2 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# యోగాతో ఆరోగ్యవంతమైన సమాజం

- ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలి
- యోగా నేర్చుకుని పదగురికి నేర్పండి
- రాందేవ్ హాస్పిటల్ సీఈవో డాక్టర్ యోబు
- రాందేవ్ ఆస్పత్రిలో ఘనంగా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :యోగాతో ఆరోగ్యం మెరుగుపడడమే కాక రోగాలకు దూరంగా ఉండవచ్చని రాందేవ్ హాస్పిటల్ డాక్టర్లు స్పష్టం చేశారు. యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం కూకట్ పల్లి లోని కుముదుని దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ రాంరాందేవ్ ఆస్పత్రి సంయుక్తంగా పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుముదుని దేవి నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, విధినిర్వహణలో ఉన్న డాక్టర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాందేవ్ ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ జీవితంలో యోగా అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి యోగ భాగం కావాలన్నారు కళాశాల ప్రిన్సిపల్ అర్చన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తమ జీవితంలో తప్పకుండా యోగాను అభ్యసించాలని సూచించారు. డాక్టర్ సుమిత్ర మాట్లాడుతూ కిడ్నీ సంబంధించిన రోగాలకు యోగ, ఫైట్స్ గురించి వివరించారు. కిడ్నీ వ్యాధిగహస్తులు యోగా ద్వారా వారి రోగానికి కొంతైనా దూరం కావచ్చు అన్నారు. డాక్టర్ లావణ్య యోగ డే సందర్భంగా పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులచే ప్రార్థన, నమాజ్ చేయించారు. డాక్టర్ జి శృతి మాట్లాడుతూ ప్రసవానికి ప్రాణాయామం యోగా ధ్యానం యొక్క ఆవశ్యకతను వివరించారు. గర్భం దాల్చిన తల్లి యోగాను అలవర్చుకొని 9 నెలల పాటు యోగా చేస్తే వారి ఆరోగ్యానికి ఉపయోగపడడమే గాక పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మించడానికి అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా ఎలాంటి ఆపరేషన్లు లేకుండా డెలివరీ జరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. రాందేవ్ హాస్పిటల్ సీఈఓ డాక్టర్ యోబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగ నేర్చుకొని వారి దైనందిన జీవితంలో రోగాలకు దూరంగా ఉండాలని సూచించారు. యోగా ద్వారా మానసిక ప్రశాంతత తో పాటు ఇతర అలవాట్లకు దూరంగా ఉండడానికి దోహదపడుతుందన్నారు. ఓం శాంతి విద్యార్థులు ఉద్యోగుల చేత ఈ సందర్భంగా నిపుణులైన యోగా మాస్టర్లచే యోగా నేర్పించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సి మల్లేశ్వరి, విద్య జై కృష్ణ, రాందేవ్ ఆసుపత్రి నర్సింగ్ సూపర్డెంట్ మేరీ జనరల్ మేనేజర్ క్రాంతి కుమార్, భారతి నాగేంద్ర, ప్రదీప్, రణదీప్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో ఘనంగా యోగా, సంగీత దినోత్సవం





జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ శ్రీ కృష్ణానగర్ లోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో యోగ, సంగీత దినోత్సవం సందర్భంగా అనేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ శిరీష భవాని శంకర్, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు ఉషా మీనాక్షి పాల్గొని , యోగాసనాల వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేశారు . యోగాసనాల వల్ల మన ఆరోగ్యం మరింత మెరుగు పడుతుంది అనే విషయాన్ని సంగీతం మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని అందిస్తుంది అనే విషయాన్ని విద్యార్థిని విద్యార్థులు తమ మాటల్లో తెలియజేశారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు యోగాసనాలు చేసి చూపించారు. విద్యార్థిని విద్యార్థులు తమ చక్కని గాత్రం తో సంగీతాన్ని ఆలపించారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బురుగుపల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ 10వ యోగ దినోత్సవ వేడుకలు సర్వేపల్లి రాధాకృష్ణ పార్క్, భారత్ నగర్ కాలనీ, ఫతేనగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకేర్స్ అసోషియేషన్ యోగ అసోసియేషన్ సభ్యుల, యోగ గురువు నరేంద్ర, మురళి, పి నాగిరెడ్డి, విజయ్ కుమార్, సత్యనారాయణ, పండుగ రాజు, వెంకటేష్, దామోదర్ నాయుడు, పి ఆర్ నాయుడు, రాయుడు, కేశవ రావు, తులసి,భాస్కర్, హరి, గణేష్ యోగ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం వర్ధంతి ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని జయశంకర్ సర్కిల్ లో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రొఫెసర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి వెన్నంటి ఉండి, రాష్ట్రసాధనలో భాగస్వాములయ్యారని చెప్పారు. తెలంగాణ సాధనే ఊపిరిగా శ్వాస ఉన్నంతవరకు ఉద్యమించారని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్లు రవీందర్ రావు, మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు కొండల రెడ్డి, శ్రీనివాస్ రాజ్, కృ్రష్ణ రెడ్డి, భేరి రామ్ చందర్ యాదవ్, వార్డ్ మెంబర్ శ్రీకళ, వార్డ్ మెంబర్ రాంబాబు, సీనియర్ నాయకులు గోవింద్ చారీ, రవికిరణ్, లవ కుమార్, సత్యనారాయణ మూర్తి, రంజిత్, నటరాజ్, యాదగిరి, కుటుంబ రావు, జమ్మయ్య, తుకారామ్, మహేష్ చారీ, శ్రీనివాస్, అలీం, దానయ్య, శ్రీనివాస్, మహిళా నాయకురాళ్లు భాగ్య లక్ష్మి, సౌజన్య, కుమారి, సుధారాణి, కళ్యాణి, పద్మా రావు, గోపాల్ యాదవ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, రాజ్ కుమార్, యాదగిరి, రమేష్, మహేందర్, నయీమ్, వెంకట్ రెడ్డి, సుభాష్, శేఖర్, నర్సింహా, సత్యనారాయణ, అజీమ్, రహీమ్, రోజా రాణి, శశికళ, రమాదేవి, సుజాత, స్వరూప, సుజాత, జయమ్మ, రాములమ్మ, ముంతాజ్ బేగం, దివ్య, నిరూప, తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ కమిషనరేట్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



కొండాపూర్,మేజర్ న్యూస్ : 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని సైబరాబాద్ పోలీసులు శుక్రవారం సైబరాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్లో యోగ డే ను నిర్వహించారు.అనంతరం సైబరాబాద్ సీఏఆర్ హెచ్క్యూటీఎస్ ఏడీసీపీ షమీర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్వయం , సమాజం కోసం యోగా అనే థీమ్తో నిర్వహిస్తున్నామన్నారు. యోగా, పరివర్తన సాధన, మనస్సు మరియు శరీరం యొక్క సామరస్యాన్ని, ఆలోచన మరియు చర్య మధ్య సమతుల్యతను మరియు నిగ్రహం మరియు నెరవేర్పు యొక్క ఐక్యతను సూచిస్తుందని అన్నారు.శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో యోగా ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ శ్రేయస్సు మరియు పనితీరును మెరుగుపరచుకోవడానికి యోగాను వారి దినచర్యలో చేర్చుకోవాలని ఆయన ప్రోత్సహించారు.యోగా శిక్షకుడు నిఖిల్ శర్మ మాట్లాడుతూ.. యోగా కేవలం వ్యాయామం కాదు; ఇది మన జీవితంలో సమతుల్యతను కనుగొనే మార్గం. ఇది ఒత్తిడిని తగ్గించడంలో, ఏకాగ్రతను మెరుగుపరచడంలో మరియు పని మరియు వ్యక్తిగత జీవితంలోని ఒత్తిళ్లను నిర్వహించడంలో మన సామర్థ్యాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది, అని ఎడిసిపి చెప్పారు.ఈ కార్యక్రమంలో డీసీపీ అడ్మిన్ రవిచందనడ్డి, సీఏఆర్ హెచ్క్యూటీఆర్ ఏడీసీపీ షమీర్, ఏసీపీలు, యోగా శిక్షకుడు నిఖిల్ శర్మ, ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి బస్తీ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నాం : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలో నానక్ రామ్ గూడా లో ప్రజా సమస్యలపై నిర్వహించిన బస్తీ బాట లో శుక్రవారం గచ్చిబౌలి కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని స్థానిక సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తమ కాలనీలో భూగర్భడ్రైనేజీ, మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్డులు రోడ్ల పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆదేశించారు.అనంతరం బస్తీలో చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి అని శానిటేషన్ అధికారులకు ఆదేశించారు. బస్తీ బాట లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి. బస్తీ బాట తో చాలా వరకు సమస్యలు పరిష్కారం అవుతున్నాయి పేర్కొన్నారు. మూడున్నర సంవత్సరాలు వ్యవధిలోనే అనేక అభివృాఎద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృాఎద్ధి కార్యాక మాలు చేయడమే లక్ష్యంగా ముందుకు పోతూ పని చేస్తానని వారు అన్నారు.నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ఎక్కడ కూడా సమయాన్ని వృాఎధా చేయకుండా గచ్చిబౌలి డివిజన్ అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడం కోసం శ్రమిస్తూ ఉంటానని వారు తెలిపారు.ఎలాంటి సమస్య ఉన్న ఇబ్బంది పడకుండా తనని సంప్రదించాలని స్థానికులకు హామీ ఇచ్చారు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి డీఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, సీనియర్ నాయకులు శివ సింగ్ ,మీన్ లాల్ సింగ్,కైలాష్ సింగ్,సంతోష్ సింగ్, మల్లేష్, జితేందర్, ప్రకాష్ సింగ్, అనంత్ రెడ్డి లల్లూ సింగ్ రమేష్ మాధవ రెడ్డి,జితేందర్ సింగ్, కవిత భాయి, బాబులు సింగ్, దేవరకొండ గోపాల్, శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ఉమేశ్వర్ గౌడ్, జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, నానక్ రామ్ గూడా కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ ఉద్యమకారుడు గూడ అంజయ్యకు లోక్‌దళ్ నివాళి



అంబర్‌పేట, మేజర్‌న్యూస్: తెలంగాణ ఉద్యమారుడు దివంగత నేత గూడ అంజయ్యకు భారత జాతీయ లోక్‌దళ్(ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు ఘన నివాళి ఆర్పించారు. హిమాయత్ నగర్ పార్టీ కార్యాలయంలో గూడ అంజయ్యతో పాటు తెలంగాణ రూపకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గూడ అంజయ్య, ప్రొ.జయశంకర్‌ల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పుళ్లూరి మాట్లాడుతూ గూడ అంజయ్య, జయ శంకర్ సార్‌ల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. యువత రాజకీయ రంగం వైపు దృష్టి సారించాలని, దేశ భవిష్యత్తు వారి చేతిలోనే ఉందన్నారు. నేటి రాజకీయాలు కంపుకొడుతున్నాయని, విలువలతో కూడిన రాజకీయాలు సమాజానికి ఎంతో అవసరమని చెప్పారు

# 'మన వివాహ వ్యవస్థ గొప్పది'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః . నాగవ ర్ధని(సంగీతం)–విశ్వనాథ్, కామేశ్వర రావు(కార్టూనిస్టు)–విశ్వనాథశైలజ, తిరుమలేశ్వ రరావు(కళారంగం)–రాజేశ్వరి, కృష్ణమోహన్(సైకాలజిస్టు)–జడచర్లసునీత,పి. సునీత(వాయిస్ ఓవర్)–రమేశ్, కుప్పాపద్మిని(టీవీ యాంకర్)–అరుణ్‌కుమార్, ఆర్.సైదులు (జానపద సంగీతం)–శ్రీలక్ష్మి, .....వీరికి సప్తపదిలో తోడునీడ పురస్కారాన్ని ప్రదానం చేసారు జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో ఈ కార్యక్రమం జరిగింది.మన వివాహ వ్యవస్థగొప్పదని దక్షిణ మధ్యరైల్వే పూర్వ జనరల్‌మేనేజర్ సి.రామకృష్ణ పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ప్రణయ కలహాలు ఉన్నా దాంపత్యబంధాన్ని నిలుపుకునే దేశం భారతదేశమని అందుకే ప్రపంచదేశాల్లోనే ఇది విశిష్ట సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు.డా.కుసుమ భోగరాజు,డా.చిల్లారాజశేఖర్‌రెడ్డి, డా.కేవీబీ వసంతరాయులు,డి.శ్రీదేవిలు అతిథులుగా హాజరయ్యారు. సంస్థ ఛైర్మెన్ గుదిబండి వెంకటరెడ్డి కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. నీరజ అనకాపల్లి(వ్యాఖ్యానం)అందించారు.. డా.సజని వల్లభనేని డైరెక్టర్ శ్రీకీర్తి నృత్య అకాడమీ శిష్యులచే సంప్రదాయ నృత్యాల సాంస్కృతిక ప్రదర్శన అలరించింది.

## ముగిసిన చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సతీమణి రూపాదేవి అంత్యక్రియలు.

### అనారోగ్య కారణాల వల్లే ఆత్మ హత్య..

### ఆల్వాల్ పిఎస్‌లో. మృతురాలి తల్లి ఫిర్యాదు



ఆల్వాల్, మజర్ న్యూస్ : చొప్పదండి నియోజక వర్గ శాసన సభ్యులు సత్యం సతీమణి రూపాదేవి గురువారం ఆత్మ హత్య చేసుకున్నారు.రూపాదేవి వికారాబాద్ జిల్లా, మునిరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయని గా పనిచేస్తున్నారు. ఎమ్. ఎల్. ఏ. సత్యం రూపాదేవీలు ప్రేమించి పెళ్లి చేసుకున్నారానివారి అన్యోన్య జీవితాసనికి గుర్తుగా ఇద్దరు (అబ్బాయి, అమ్మాయి లు )పిల్లలకుడా ఉన్నారు. ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో చొప్పదండి నుండి ఎమ్. ఎల్. గామేడిపల్లి సత్యం గెలుపొందిన సందర్భంగా వారి బంధువులతో కలసి తిరుపతికి వెళ్లి దర్శికున్నారని తెలిసింది. ప్రస్తుతం ఆల్వాల్ లోని పంచాశిలా కాలనీ, శిఖరా అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్నారని, శాసన సభ్యునిగా విధుల్లో భాగంగా చొప్పదండి నియోజక వర్గం లో పర్యటించేందుకు సత్యం వెళ్ళగా, గురువారం సాయంత్రం ఆయనికి ఆయన సతీమణి రూప ఉరివేసుకొని ఆత్మ హత్యకు పాసల్పడిన సమాచారం తెలుసుకొని హుటాహుటిన తిరిగి వాచ్చారు.శుక్రవారం రూపాదేవి అంత్యక్రియలు తిరుమలగిరి స్మశానావాటికలో నిర్వహించారు. ఈ విషయమైన ఆల్వాల్ పోలీసులకు రూపాదేవి తల్లి పిర్యాదు చేశారాని పోలీసులు తెలిపారు. పిర్యాదులు ఆమె రూపాదేవి అప్పుడప్పుడు అనారోగ్యం తో భాధపడుతుండేదని, రూప అస్తమా హత్య చేసుకువడానికి అనారోగ్యమే కారణమని పేర్కొన్నారని తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్త ప్రారంబిస్తున్నట్లు స్తున్నట్లు పోలీసులు తెలిపారు.చొప్పదండి ఎమ్. ఎల్.. ఏ.,సత్యం కు పలువురి పరామర్శ. సతీమణి రూపాదేవిని కోల్పోయి దుఃఖం లో ఉన్న సత్యం ను కాంగ్రెస్ కు చెందిన మంత్రులు , పొన్నం ప్రభాకర్,మల్కాజ్గిరి మాజీ శాసన సభ్యులు మైనం పల్లి హన్మంతా రావు సత్యం ను పరామర్శించారు. ఇలాంటి సమయం లోనే ధర్యంగా ఉండాలని ఓదార్చారు.

# నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి

▶▶ 24లక్షల మంది నీట్ విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలి - ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ▶▶ మోడీకి నీట్ అంటే ఏమిటో తెలీదు

▶▶ ఎప్పుడు పరీక్షలు రాయని మోడీ పరీక్షపే చర్చ అంటాడు ఇది మన దౌర్భాగ్యం - డా. సత్యం శ్రీరంగం





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వం, ఎన్టిఏ నిర్వహించిన నీట్ ఎగ్జామ్స్ లో పేపర్ లీక్ లు, అక్రమాలపై విద్యార్థులకు న్యాయం చేయాలని ఏఐసీసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈ గాంధీ భవన్ నుంచి బషీర్ బాగ్ లోని బాబుజగ్జీవన్ రావు విగ్రహం వరకు నిర్వహించిన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు ఛామల కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ఎమ్మెల్సీకి బలమూరి వెంకట్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధులు డా. సత్యం శ్రీరంగం, కనగాల మహేష్, ఫిషర్ మెన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ నువ్వు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నీట్ ఎగ్జామ్ ని బాధ్యతగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం ఎన్టిఏ విఫలమైయ్యాయని అన్నారు. 24లక్షల మంది నీట్ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని చెప్పారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారం పై సుప్రీం కోర్ట్ సిట్టింగ్ జడ్జి తోటి ఎంక్వయిరీ జరిపించాలని, నీట్ పరీక్షను రద్దు చేసి నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహించడంలో ఎన్టిఏ విఫలమైంది కాబట్టి ఎన్టిఏని బ్యాన్ చేయాలని, నీట్ పరీక్ష అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పది రోజులుగా నీట్ వివాదం దేశంలో చెలరేగుతున్న ప్రధాని మోడీ ఎక్కడా స్పందించలేరని, ఎప్పుడు పరీక్షలు రాయని మోడీ పరీక్ష పేచర్చ అని పరీక్షలకు ముందు విద్యార్థులతో పరీక్షల్లో ఎలా వ్యవహరించాలో కూడా మాట్లాడుతారు కానీ నీట్ పరీక్షల పైన ఇంత చర్చ జరుగుతుంటే మౌనంగా ఉండడం ఏంటని ప్రశ్నించారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ లు నీట్ విషయంలో స్పందించకపోతే తెలం గాణ లో తిరుగనివ్వమని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు, కార్యకర్తలు మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష ఫలితాలు విడుదలలో కేంద్ర ప్రభుత్వం విఫలం : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :దేశవ్యాప్తంగా ఇంత పెద్ద వ్యవస్థ ఉండి కేంద్ర ప్రభుత్వం నీట్ ప్రవేశ పరీక్షలు సరిగా నిర్వహించలేకపోవటం సిగ్గుచేటని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ధ్వజమెత్తారు. గత ఏడు ఎనిమిది సంవత్సరాలుగా నీట్ ప్రవేశపరీక్ష విధానంలో ఇదే తంతు కొనసాగుతుందని ఇది పారదర్శకతకు పాతర వేయడమేనని ఆయన విమర్శించారు. ఈ సంవత్సరం జరిగిన నీట్ ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదలపై జరుగుతున్న గందరగోళంలో నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు గాంధీభవన్లో జరిగిన నిరసన కార్యక్రమానికి అక్కడి నుండి ట్యాంక్ బండ్ వరకు జరిగిన ర్యాలీలో బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పరీక్షల నిర్వహణలో ఫలితాల విడుదలలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. అనవసర గోప్యత పాటిస్తూ పారదర్శకత లేకుండా వ్యవహరిస్తూ విద్యార్థులను వారి తల్లిదండ్రులను తీవ్ర గందరగోళానికి గురి చేస్తుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ పరీక్షల నిర్వహణ కోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ( ఎన్ టి ఏ) విశ్వసనీయమీదే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. కనీసం ఫలితాలు ఎప్పుడు విడుదల చేస్తారు చెప్పడంలోనూ సంస్థ విఫలమైందని రమేష్ విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరాగం కాకుండా పూర్తిస్థాయి సన్నద్ధతతో పరీక్షలు నిర్వహించాలని ఆయన సూచించారు. సమయానికి పరీక్ష నిర్వహించకపోవడం ఫలితాలు విడుదల చేయకపోవడం ఎప్పుడు ఫలితాలు విడుదల చేస్తారు తెలియజేయకపోవడం పేపర్ లీకేజీ మళ్లీ పరీక్షలు నిర్వహించడం వంటి గందరగోళ పరిస్థితుల మధ్య విద్యార్థులు వారి తల్లిదండ్రులు మానసిక ఆందోళనకు గురవుతారన్నారు.

## పేద విద్యార్థులకు సేవ చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయం కార్పొరేటర్ సతీష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ భగత్ సింగ్ పార్క్ లో తెలంగాణ ప్రగతి సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో బాయమ్మ, నర్సింగ్ రావు ఆధ్వర్యం లో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఉచిత నోట్ బుక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫతే నగర్ డివిజన్ కార్పొరేటర్ సతీష్ గౌడ్, సనత్ నగర్ సీఐ పురుషోత్తం రెడ్డి, రాంగోపాల్ పేట్ సీఐ నర్సింగ్ రావు గారు పాల్గొని విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ గత 9 సంవత్సరములు గా ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ట్రస్ట్ ద్వారా నోట్ బుక్కులు పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అని ట్రస్ట్ సభ్యులను కార్పొరేటర్ అభినందించారు.

## అంతర్జాతీయ ప్రయాణం కోసం క్రెడిట్ కార్డులు

హైదరాబాద్, మేజర్ న్యూస్: అంతర్జాతీయ ప్రయాణ ఖర్చులపై ఆదా చేయడానికి, సాధారణంగా వినియోగదారులు తక్కువ ఫారెక్స్ మార్క్-అప్ ఛార్జీలు కలిగిన క్రెడిట్ కార్డ్ ల కోసం చూస్తారు. అయితే, అంతర్జాతీయ యాత్రికులు క్రెడిట్ కార్డ్ని తమ ప్రయోజనం కోసం ఉపయోగించుకోవటానికి అనేక ఇతర మార్గాలు కూడా ఉన్నాయి. కాంప్లిమెంటరీ ఇంటర్నేషనల్ లాంజ్ యాక్సెస్, అంతర్జాతీయంగా చేసే వినియోగం పై వేగవంతమైన రివార్డ్లు, ఎయిర్పోర్ట్ లాంజ్ సేవ మొదలైన ప్రయోజనాలు కూడా వినియోగదారులు గణనీయమైన మొత్తాన్ని ఆదా చేయడంలో సహాయపడతాయి. ఇటువంటి ప్రయోజనాలు సాధారణంగా ప్రీమియం మరియు సూపర్-ప్రీమియం క్రెడిట్ కార్డ్లపై అందుబాటులో ఉంటాయి. కాబట్టి, అర్హత అనేది పరిగణనలోకి తీసుకోవాల్సిన మొదటి విషయాలలో ఒకటిగా ఉంటుంది . అంతర్జాతీయ ప్రయాణానికి క్రెడిట్ కార్డ్ని ఎంచుకునే ముందు, ఆయా సంస్థలు అందించే సేవలు ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయో లేదో తనిఖీ చేయాలి. ఉదాహరణకు, ఒక కార్డ్ కాంప్లిమెంటరీ హెూటల్ మెంబర్షిప్లను అందిస్తే, ఆ ప్రయోజనం ప్రపంచవ్యాప్తంగా వర్తిస్తుందని మీరు నిర్ధారించుకోవాలి. ప్రయాణ ప్రయోజనాలతో పాటు, రివార్డ్ ప్రోగ్రామ్ మరియు ఇతర ఫీచర్లు కూడా మీ ఖర్చు విధానాలకు అనుగుణంగా ఉన్నాయో లేదో తనిఖీ చేయాలి. తక్కువ ఫారెక్స్ మార్క్-అప్ ఫీజు, కాంప్లిమెంటరీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లాంజ్ యాక్సెస్, హెూటల్ మెంబర్షిప్లు, ఇతర ప్రయోజనాల ద్వారా అంతర్జాతీయ ప్రయాణంలో గణనీయమైన పొదుపులను పొందడంలో వినియోగదారులకు సహాయపడే క్రెడిట్ కార్డ్లలో ఐడిఎఫ్ సి ఫస్ట్ వెల్త్ క్రెడిట్ కార్డ్, హెచ్ డి ఎఫ్ సి గోల్డ్ రేగాలియా క్రెడిట్ కార్డ్,ఎస్ బి ఐ కార్డ్ ఎలైట్, ఏ యు బ్యాంకు జెనీత్ ంక్రెడిట్ కార్డ్, వంటివి ఉన్నాయి

# స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వితరణ

- తారకనాథ్ వర్ధంతిని 'యూనియన్ డే' గా నిర్వహణ








హైదరాబాద్, మేజర్ న్యూస్ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, దివంగత వై తారకనాథ్ 20వ వర్ధంతిని 'యూనియన్ డే'గా నిర్వహించారు. ఎల్సీపీసీ యూనిట్ ఆవరణలో దివంగత వై తారకనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం యూనియన్ సామాజిక బాధ్యతలో భాగంగా ఎస్ బీ ఐ ఎస్ యూ హెచ్ సీ ఆధ్వర్యంలో సఫిల్గూడలోని మాతృ ఫౌండేషన్కు కూలర్లు, హాట్ ప్యాక్లు, కుక్కర్లు, కిరాణా వస్తువులు, బ్రెయిలీలో వివిధ సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలు, యుటిలిటీ వస్తువులు అందజేశారు. మాతృ ఫౌండేషన్ అంధులకు, అనాథులకు సేవ చేస్తుంది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఆర్ శ్రీరామ్ చిన్నారులతో మాట్లాడారు

ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజియన్, రీజినల్ సెక్రటరీ ఎస్ నాగ భాస్కర్, ఎస్ బీ ఐ ఎస్ యూ హెచ్ సీ ప్రెసిడెంట్ సీహెచ్ శ్రీధర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ, సికింద్రాబాద్ రీజియన్ ఆర్ శ్రీరామ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో సమాజానికి మంచి చేయాలి : బండి రమేష్




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సేవా దృక్పథంతో, సమాజానికి మంచి చేయాలనే ఉద్దేశంతో ముందుకెళ్లడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రగతి సేవా సంస్థ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి దివంగత పాండు ముదిరాజ్ సంస్మరణ సందర్భంగా ఆయన సతీమణి శకుంతల తనయుడు నర్సింగరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఫతేనగర్ లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్బులు ఎన్ని ఉన్నా సేవా దృక్పథం లేకుంటే నిరర్థకమన్నారు ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 20 వేల పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి దాతృత్వం వల్ల నిరుపేద పిల్లలకు మేలు జరుగుతుందని వారు విద్యావంతులవుతారని పేర్కొన్నారు. చదువు వల్లే సామాజికతి మారుతుందని చెప్పిన మాజీ రాష్ట్రపతి దివంగత అబ్దుల్ కలాం విద్యార్థులకు చదువు చెబుతూనే మరణించారన్నారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, కుక్కల రమేష్, రాజు, మద్దూరి రాము, మట్టే ప్రసన్నకుమార్, రాజ్ పటేల్, రమేష్ బాబు, ఎల్ నర్సింగరావు , వెంకట దాస్ తదితరులు పాల్గొన్నారు.



కూకట్ పల్లి వాస్తవ్యులు దివంగత కురుమయ్య గారి దేవేందర్ రావు జయంతి సందర్భంగా కూకట్ పల్లి దేవస్థాన్ విల్లాస్ కేడీఆర్ సర్కిల్ వద్ద ఉన్న వారి విగ్రహానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భౌతికంగా దేవేందర్ మన మధ్యలో లేకున్న మన హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. వారు కన్న కలలు నిజమవుతాయని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి బజరంగ్ యూత్ సభ్యులు నవీన్ రావు, కె.భాస్కరరావు, పి.కాంతారావు, ఆనంద్ రావు, దుర్గా ప్రసాద్ రావు, భాను ,కట్టా శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లోని విద్యార్థులను ఉన్నత స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః వసతి గృహాల్లోని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఏదిగేలా ఉపాధ్యాయులు,వసతి గృహాల సంక్షేమ అధికారులు పిల్లలను తీర్చిదిద్దాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన హాస్టల్ నిర్వహణపై సంక్షేమ అధికారులు, నాలుగో తరగతి సిబ్బందికి ఒక రోజు ఓరియంటేషన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో విద్యా వ్యవస్థ బాగుంటుందని,తల్లిదండ్రులు తమ పిల్లలను మహాత్మా జ్యోతిరావు పూలే వసతి గృహాల్లో పంపిచడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ జిల్లాలో 50 వసతి గృహాల్లో సుమారు 7వేలకుపైగా విద్యార్థులు ఉంటున్నారన,ఇ, వసతి గృహాల్లోని సంక్షేమ అధికారులు సామాజీక బాధ్యతగా పనిచేస్తూ,పిల్లలకు క్రమ శిక్షణ,మంచి ఆహారం, నాణ్యమైన విద్య బోధనను అందించి,పిల్లల ఏదుగుదలకు కృషిచేయాలన్నారు. విద్యార్థులకు సకాలంలో టెక్స్టుబుక్స్,నోట్ బుక్స్,యూనిఫామ్స్, వసతి సౌకర్యాలు అందేలా చూడాలన్నారు. వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, మోను ప్రకారం భోజనం సవతి కల్పించాలన్నారు. బాగా పనిచేసే సంక్షేమ అధికారులకు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు, నిర్లక్ష్యంగా వ్యవహారించే అధికారులపై తగిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు.హాస్టల్‌ల నిర్వహణ బాగుండాలని, వసతి గృహాలకు ఏమైనా చిన్న,చిన్న మరమ్మతులు ఉంటే తగిన ప్రతిపాదనలు పంపితే,వాటికి తగిన నిధులు మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. ఏస్సెస్సీ,ఇంటర్,ఐసెట్‌లో ఉన్నత మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఐసెట్‌లో రాష్ట్ర స్థాయలో 2వ ర్యాంకు సాధించిన దారుషిఫా బి.సి. కళాశాల,బి.సి..హాస్టల్ విద్యార్థి జెల్లా భరత్ ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరంలో 959 మార్కులు సాధించిన యాకుత్‌పురా బి.సి.కాలేజీ బి.సి. హాస్టల్ విద్యార్థి ఎన్. అభిషేక్,పదవ తరగతిలో 9.5 జి.పి.ఏ.సాధించిన గోల్కొండ బి.సి. హాస్టల్ విద్యార్థి బోయిన ప్రభాకర్,9.2 జి.పి.ఏ. సాధించిన వి.ఎన్.నగర్ బి.సి. హాస్టల్ విద్యార్థి జాడే విశాల్, 9.0 జి.పి.ఏ. సాధించిన ఫలక్‌నుమా విద్యార్థిని కుమారి ఆదిలక్ష్మి,9.00 జి.పి.ఏ. సాధించిన గోల్కొండ బి.సి. హాస్టల్ విద్యార్థి వి. గణేష్‌ను వసతి గృహాల సంక్షేమ అధికారులు బి.జ్యోతి, విజయలక్ష్మి, నర్మదా, రేణుకలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరు పాటిల్ హేమంత్ కేశవ్,డి.ఆర్.ఓ. వెంకటాచారి, జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి జి. ఆశన్న, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. బిర్జిస్ ఉన్నీసా,యాకుత్‌పురా మెడికల్ ఆఫీసర డా. ఆయేషా, వసతి గృహాల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగాను తమ జీవనశైలిలో భాగస్వామ్యం చేసుకోవాలి

- మేయర్ దొంతగాని శాంతిగౌడ్
- యోగా గురువు శంకరాచారి నేతృత్వంలో యోగాసనాలు
- బీజేపీ కార్యలయంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌ః యోగాను ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో భాగస్వామ్యం చేసుకోవాలని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం యోగా గురువు శంకరాచారి ఆధ్వర్యంలో బాలాజీనగర్‌లోని బీజేపీ కార్యలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. యోగా గురువు శంకరాచారి అందరికి యోగాసనాల్లో శిక్షణతో పాటు ఆసనాలను వేయించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా హజరైనా మేయర్ దొంతగాని శాంతిగౌడ్ మాట్లాడుతూ...దేశంలో అతిపురాతనమైన సంప్రదాయాలలో యోగా ఒకటన్నారు. యోగా వల్ల మానసిక , శారీరక ఆరోగ్యానికి ఎంతో ఉపయుక్తమని తెలిపారు. వయస్సుతో పని లేకుండా యోగాసనాలు సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలన్నారు. యేగా గురువు శంకరాచారి మాట్లాడుతూ...ప్రతి వ్యక్తికి యోగా సర్వరోగ నివారిణిగా పనిచేస్తుందన్నారు. యోగాతో ఆరోగ్యం , మానసికానందం కలుగుతుందని చెప్పారు. తాను నేర్చుకున్న యోగా విద్యను అందరికి నేర్పాలనే ఉద్దేశ్యంతో ఉచితంగా ప్రతి ఆదివారం రెండు గంటల పాటు యోగా నేర్పిస్తానని తెలిపారు. అనంతరం యోగా గురువుకు మేయర్ శాంతిగౌడ్ శాలువతో సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర కుమారుడి ప్రగల్భాలు మానుకోవాలి

## కూకట్‌పల్లి టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జన్యూ సాయి




కూకట్‌పల్లి,మేజర్‌న్యూస్: ఉత్తర కుమారుడి లెక్క ఉత్తి ఉత్తి మాటలతో బండికి మూటలు మోసే వసూల్ రాజా శేరి సతీష్ రెడ్డి నువ్వుకూడా మా నియోజకవర్గ ఎమ్మెల్యేను విమర్శించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది అని కూకట్ పల్లి నియోజకవర్గ బి ఆర్ యస్ పార్టీ అధ్యక్షులు జన్ను సాయి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. మాజీ మంత్రి సర్వేను అడ్డుపెట్టుకొని నీకు కనీస అర్హత కూడా లేని అధ్యక్ష పదవిని అడ్డదారిలో తెచ్చుకుని వయోవృద్ధులు కూడ పెట్టుకున్న పెన్సన్ డబ్బులను దోచేయడంమీ నాన్నతో ఉన్న పరిచయాలను అడ్డుపెట్టుకొని బ్యాంకుల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసి పదవి విరమణ చేసిన వారికి వచ్చే లక్షలాది రూపాయలను నిర్మాణ రంగంలో పెట్టుబడి పేరుతో దోచేసి కనీసం వారికి పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి ఇవ్వకుండా సంవత్సరాల తరబడి ఇంటి చుట్టూ తిప్పుకుంటున్న నువ్వా నీతులు వల్లించేదికూకట్పల్లి నియోజకవర్గంలో మా ఎమ్మెల్యేకు ఉన్న మంచిపేరును ఆయన పనితీరును గుర్తించిన ప్రజలు ఆయనకు 72000 ఓట్ల భారీ మెజారిటీతో మూడో సారి విజయాన్ని కట్టబెడితే దాన్నికూడా జిర్ణించుకోలేని మీ మూర్ఖత్వాన్ని ప్రజలు గమనిస్తున్నారుకూకట్పల్లి ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత..సత్తా..నిబద్ధత ఉన్నది కనుకనే మా ఎమ్మెల్యే అధికారులతో ప్రభుత్వ క్యాంప్ ఆఫీలో సమీక్ష నిర్వహించి గత ప్రభుత్వ హయాంలో మొదలుపెట్టిన పనులు ఎందుకు పూర్తి కావడంలేదు అని అధికారులను నిలదీశారుఅది ప్రభుత్వ కార్యాలయం అని కూడా అవగాహన లేని తెలియని సతీష్ రెడ్డి చీప్ ప్రచారం (చిల్లర ప్రచారం) కోసం ఎమ్మెల్యేపైన విమర్శలు చేయడం సిగ్గు చేటుఅసలు నీ గురువింద నీతుల సంగతి తేల్చాలంటే చాలనే ఉందిఅనవసరవు ప్రచారం కోసం నీ గత చరిత్రను మరో మారు రోడ్డు పాలు చేసుకోవాలనుకుంటే అందుకు సిద్ధంగా ఉండుఏదో అధికార పార్టీలో ఉన్నాను అనీనియోజకవర్గంలో బండిసాఫీగా నడిచేందుకు ఇంధనం సమకూరుస్తానని ఒప్పందం చేసుకుని మిడిసిపడుతున్న నీపై మీ నాయకులే నారాజ్ గా ఉన్నారనే విషయం ముందు గమనించునువ్వు నీ అనుచరులుగా చలామణి అవుతూ కొందరు మరియు నీ అనుచరుడు బచ్చు నాగ మల్లేశ్వరరావు అధికారులకు వ్యాపారస్తులపై ఇండ్ల నిర్మాణదారులపై పిర్యాదులు చేస్తూ విచ్చలవిడిగా వసూళ్లకు పాల్పడుతున్న విషయం పోలీసులకు పిర్యాదు చేసేందుకు బాధితులు సిద్ధం అవుతున్నారు..వారికి మీ పార్టీ నాయకులే సహకారం అందిస్తున్నారు. అంటే నివ్వు చేస్తున్న అవినీతి అక్రమాలు ఏ స్థాయికి చేరాయో అర్థం అవుతుందిగడిచిన పదేళ్లలో కనీసం పదిమందికి కూడా సహకారం అందించని నువ్వు కొందరు మీడియా మిత్రులను అడ్డు పెట్టుకొని హౌసింగ్ బోర్డులో అల్విన్ కాలనీలో బఫర్ జోన్ లో సాగిస్తున్న అక్రమాల పర్వం సర్వం ప్రజలకు తెలుసనే విషయం గుర్తుపెట్టుకో సతీష్ రెడ్డిమా ఎమ్మెల్యే ఏ పార్టీలో చేరుతారో చెప్పాలంటున్న నువ్వు ముందు గత అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసిన బండి రమేష్ కి నువ్వు ఓటు వేశావో లేదో ఒకసారి ఆత్మవిమర్శ చేసుకో లేదంటే పదేండ్ల ప్రతిపక్షంలో కాంగ్రెస్ జెండా మోసిన కార్యకర్తను అడిగితే తెలుస్తుంది నీ బాగోతం..ఎందుకంటే పక్క పార్టీ నుండి వచ్చి పోటీచేసిన మీ బండి కి ఏమి తెలుస్తుంది నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరో వసూల్ రాజాలు ఎవరో... సమస్యల పరిష్కారంకోసం అవసరమైతే ముఖ్యమంత్రిని నియోజకవర్గ ఎంపీని కలిసేందుకు సిద్ధం అని మా ఎమ్మెల్యే ప్రకటించగానే చెడ్డీలు తడుపుకుంటున్న మిమ్మల్ని చూస్తే రాబోయే రోజుల్లో మీ పరిస్థితి ఏమిటా అని సందేహపడాల్సి వస్తుందిఇకనైనా బుద్ధిగా నీ పని నువ్వు చేసుకుని బండికి వసూళ్ల ద్వారా ఇంధనం సమకూర్చుకోఅంతేగానీ అనవసర ప్రచారం కోసం మా ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే కూకట్ పల్లి లో గత 30 ఏండ్ల గా ప్రజలచే చిత్కరించ బడిన మీరు మరింత చిత్కారనికి గురికాక తప్పదన్నారు.

# జయశంకర్ సార్‌కు జగన్నాథం నివాళులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃనాలుగన్నర కోట్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచ స్థాయిలో వినిపించిన శక్తి తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్‌ను ఈ జాతి ఏనాటికి మరువవదని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు కౌలె జగన్నాదం అన్నారు. మూడు తరాల ఉద్యమ వారది జయశంకర్ సార్ ఆశయ సాధన కోసం తెలంగాణ యువత ముందుకు సాగాలని ఆయన సూచించారు. శుక్రవారం జయశంకర్ సార్ వర్దంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసిన విశ్వకర్మ నాయకులు నివాల్లు అర్పించారు. ఈ సందర్భంగా జగన్నాదం మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పరితపించిన తెలంగాణ సిద్దాంత కర్త, తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని జయశంకర్ సార్ నిరంతరం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్థారన్నారు.

# నారాయణ కాలేజీలో విద్యార్థి దుర్మరణం..!




హయత్ నగర్, మేజర్ న్యూస్ :ప్రమాదవశాత్తు ఇంటర్ విద్యార్థి మృఎతిచెందిన విషాద ఘటన హయత్నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోహెడ నారాయణ కళాశాలలో గిరీష్ కుమార్ అనే విద్యార్థి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. తనకు ఇష్టం లేకపోయినా తల్లిదండ్రులు తనను హాస్టల్ వేశారంటూ గిరీష్ కుమార్ అనే విద్యార్థి గురువారం అర్ధరాత్రి కళాశాల గొడ దూకేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో గోడపై ఉన్న విద్యుత్ తీగలు గిరీష్ కుమార్కు తగలడంతో అతడు అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకున్నట్లు ఇన్ స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.

# కళాభూమి ప్రథమ వార్షికోత్సవం నేడు



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కళాభూమి(ది డెస్టినేషన్ ఆఫ్ఆర్ట్స్)సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ప్రథమ వార్షికోత్సవం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నేడు శనివారం 22సాయంత్రం 6గం.లకు నిర్వహిస్తున్నారు. కూచిపూడి ,భరతనాట్యం, ఇతర సంప్రదాయ నృత్యరీతులను పలువురు కళాకారులు ప్రదర్శించనున్నారు. డా.కుందనిక, పరిస్మిత, నమ్రత, అఖిల,అక్షత, శ్రిత,యశస్విని,మాన్య, ప్రణిత, నేత,అనురాధ, హాసిని,ఉమా, అనన్య ఈ వేడుకల్లో పాల్గొంటున్నారు.

## ఆడియో వీడియో వాహనాన్ని లాంఛనంగా ఆవిష్కరించిన నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి శుక్రవారం బంజారహిల్స్ రోడ్డు నెం.12లోగల ఐ.సి.సి.సి.బిల్డింగ్ ప్రాంగణంలో ప్రత్యేకంగా హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సిఎస్‌సి)హైదరాబాద్ సిటీ పోలీస్‌లు సంయుక్తంగా ఇన్నోవేటివ్ వాహనాన్ని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ వాహనం ప్రత్యేకతలు ఆడియో,వీడియో వాహనంద్వారా క్రిటికల్ సెఫ్ట్ గురించి ప్రజలకు తగిన అవగాహన కల్పించడం, వాహనాన్ని మైండ్ స్పెస్ రహేజా సంస్థ నిధులతో కమ్యూనిటీ సెఫ్ట్,కార్పొరేట్ సోషల్ సెస్పాంసిబిలిటీ గురించి పూర్తిగా అవగాహన కల్పించే సరికొత్త ఆడియో,వీడియో వాహనంద్వారా ప్రజల్లో తగిన చైతన్యం తీసుకువచ్చేందుకు ఈ వాహనాన్ని నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రచార వాహనాన్ని నడిపి,ప్రజలకు ఆడియో,వీడియోల ద్వారా తగిన అవగాహన కల్పించే సదుపాయం ఈ వాహనంలో సమకూర్చబడింది.

# దక్షిణ భారతదేశంలో అతిపెద్ద పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభం

**- ఈనెల 23 వరకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో.. - దేశ, విదేశాల నుంచి 200 మందికి పైగా ఎగ్జిబిటర్లు రాక**







హైదరాబాద్, మేజర్, న్యూస్: దక్షిణ భారతదేశంలో అతిపెద్ద పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన 'ఇండోమ్యాక్' ఎగ్జిబిషన్ను ముఖ్య అతిథి శ్రీ కుమగయి, సీ ఓ ఓ డైరెక్టర్, కోయికే కట్టింగ్ మరియు వెల్డింగ్ ఇండియా లిమిటెడ్‌బీ హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నేడు ప్రారంబించారు. ఈ ఎగ్జిబిషన్ ఈ నెల 23వ తేదీ వరకు జరగనుంది. బీ2బీ ఇండస్ట్రియల్ మెషినరీ, ఇంజనీరింగ్ ఎగ్జిబిషన్ ఇది. ఈ ఎగ్జిబిషన్లో మెషిన్ టూల్స్, ఆటోమేషన్, రోబోటిక్స్, వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఇండస్ట్రియల్, ఇంజనీరింగ్ ఉత్పత్తులు, సేవలు, భారీ, తేలిక పాటి యంత్రాలు, యంత్ర పరికరాలు, ఉపకరణాలు, సాధనాలు, పాక్షిక సాంకేతిక పరికరాలు, ఉత్పత్తులు, ఇంజనీరింగ్ సాధనాల ప్రదర్శన ఉంటుంది. అత్యాధునిక సాంకేతికతలు, గ్లోబల్ ఇన్నోవేషన్‌లు, ఆధునిక పరిష్కారాలతో సహా విస్తృతమైన పారిశ్రామిక అప్లికేషన్‌లను ఆవిష్కరించడం దీని ముఖ్య ఉద్దేశం. వీటిలో కొన్ని భారత్‌లో మొదటిసారిగా పరిచయం కానున్నాయి. మూడు రోజుల ఈ ఎక్స్‌పో హైదరాబాద్‌లో జరగనున్న ఇండోమ్యాక్ మూడో ఎడిషన్. అంతకుముందు 2022, 2023 సంవత్సరాల్లో నిర్వహించిన రెండు ఎడిషన్‌లు అపూర్వమైన విజయాన్ని సాధించాయి. ఎగ్జిబిటర్‌లు, సందర్శకులు ఇద్దరికీ ఉపయోగపడింది. ఇండోమ్యాక్ హైదరాబాద్‌తో పాటు జంషెడ్‌పూర్, నాగ్‌పూర్‌తో సహా భారతదేశంలోని ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలలో ఏటా జరుగుతుంది. ఈ సంవత్సరం ఇండోమ్యాక్ ఎగ్జిబిషన్‌లో దేశ, విదేశాల నుంచి 200 మందికి పైగా ఎగ్జిబిటర్లు విచ్చేశారు. ఇండస్ట్రియల్ మెషినరీ కొనుగోలుదారులు, అమ్మకందారుల సమ్మేళనాలలో ఇది ఒకటి. 750కి పైగా లైవ్ మెషినరీలను ప్రదర్శిస్తున్నారు. 900కి పైగా ప్రసిద్ధ జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్‌లు ప్రదర్శనలో ఉన్నాయి. ఈ మూడు రోజులలో ఎగ్జిబిషన్‌కు పాన్ ఇండియా నుంచి.. ముఖ్యంగా దక్షిణ భారతదేశం, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి 18,000 మంది సందర్శకులు వచ్చే అవకాశం ఉంది. ఈవెంట్ కోసం 12,000 మంది సందర్శకులు ముందస్తుగా నమోదు చేసుకున్నారు. ఎక్స్‌పోకు ప్రవేశం ఉచితం. ఇండోమ్యాక్ ఎక్స్‌పోలో ఇంజినీరింగ్ మెషినరీ, మెషిన్ టూల్స్, ఆటోమేషన్, రోబోటిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, హ్యాండ్ టూల్స్, పవర్ టూల్స్, సీఎన్సీ మెషీన్‌లు, మెటీరియల్ హ్యాండ్లింగ్ ఎక్విప్‌మెంట్, హైడ్రాలిక్స్, న్యూమాటిక్స్, వెల్డింగ్ ఎక్విప్‌మెంట్స్, సేఫ్‌డక్ట్స్, సేఫ్‌డక్ట్స్ క్విప్మెంట్, లేజర్ టెక్నాలజీ, ఎన్-ఇండస్ట్రియల్, ఇంజనీరింగ్ సెక్టార్ నుంచి ఇతర కేటగిరీలు కలవు.

# వోల్వో సీఈ కొత్త ఈసీ210 ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్, న్యూస్: వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ (వోల్వో సీఈ ఇండియా) 'బిల్ట్ ఫర్ భారత్' ఇరవై టన్నుల ఎక్స్‌కవేటర్ కొత్త ఈసీ210ను వోల్వో సీఈ ఇండియా సౌత్ అండ్ వెస్ట్ మార్కెట్ ఏరియా హెడ్ సాను జార్జ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎక్స్‌కవేటర్ అత్యుత్తమ పనితీరు, అసాధారణ ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు. 'కరో జ్యాదా కి ఉమీద్' అనే క్యాంపెయిన్ కూడా ప్రారంభించామని తెలిపారు.

ఈ సందర్భంగా వోల్వో సీఈ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ డిమిత్రోవ్ కృష్ణన్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ అభివృద్ధికి హైదరాబాద్‌లో ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్, భవిష్యత్తులో మెట్రో విస్తరణ ప్రాజెక్టులకు అనుగుణంగా డబుల్ డెక్కర్ కారిడార్‌తో తెలంగాణ మౌలిక సదుపాయాల కార్యక్రమాల వెనుక ఒక ముఖ్యమైన శక్తిగా అవతరించిందని తెలిపారు. పట్టణ నిర్మాణానికి అధునాతన సామర్థ్యాలతో, ఆంధ్ర, తెలంగాణ మార్కెట్‌లలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి సరికొత్త ఈ ఎక్స్‌కవేటర్ కచ్చితంగా సరిపోతుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో స్థిరమైన, వినూత్నమైన మౌలిక సదుపాయాల వృద్ధికి మా అంకితభావాన్ని సూచిస్తుందన్నారు.

ఇరవై టన్నుల క్లాస్ క్రాలర్ ఎక్స్‌కవేటర్ అత్యుత్తమ పనితీరును అందిస్తుందన్నారు. భద్రత, ఆపరేటర్ సౌలభ్యం, సర్వీసింగ్ సౌలభ్యం కలదన్నారు. బెస్ట్-ఇన్-క్లాస్ అటాచ్‌మెంట్ కాన్ఫిగరేషన్ తదుపరి తరం పాజిటివ్ కంట్రోల్ హైడ్రాలిక్స్ సిస్టమ్‌తో ఉందన్నారు. భారత్‌లో తయారు చేసిన టీ3 ఎలక్ట్రానిక్ ఇంజిన్‌తో వస్తుందన్నారు. ఇది తక్కువ ఆర్పీఎం వద్ద కూడా అధిక టార్క్‌ను అందించగలదన్నారు. డూ-ఇట్-ఆల్ ఎక్స్‌కవేటర్ రోడ్డు బిల్డింగ్, రాక్ బ్రేకింగ్, జనరల్ కన్‌స్ట్రక్షన్, వేస్ట్ మేనేజ్‌మెంట్, క్వారీలు, ఇసుక మైనింగ్ మొదలైన ఏవైనా తేలికపాటి, మధ్యస్థ లేదా భారీ-డ్యూటీ అప్లికేషన్‌ల కోసం అధిక విశ్వసనీయత అసాధారణ ఇంధన సామర్థ్యాన్ని అందిస్తుందన్నారు. ఈ వారం ప్రారంభంలో వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ (వోల్వో సీఈ) శ్రీరామ్ ఆటోమాల్ (ఎస్ఏఎంఐఎల్), ప్రీ-ఓన్డ్ వాహనాలు, నిర్మాణ సామగ్రి కోసం భారత్‌లో అతిపెద్ద 'ఫైజిటల్' మార్కెట్‌ప్లేస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుందని తెలిపారు.

# స్టాన్లీ లైఫ్‌స్టైల్స్ లిమిటెడ్ ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : బెంగళూరుకు చెందిన, దేశంలోనే అతిపెద్ద సూపర్ -ప్రీమియం మరియు లగ్జరీ ఫర్నిచర్ బ్రాండ్ అయిన స్టాన్లీ లైఫ్‌స్టైల్స్ లిమిటెడ్, ముఖ విలువ 2రూపాయల ఈక్విటీ షేరుకు 351 రూపాయల నుండి 369 రూపాయలవరకు ధరను నిర్ణయించింది. - ప్రతి దాని తొలి ప్రారంభ పబ్లిక్ సమర్పణ కోసం. కంపెనీ యొక్క ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ సబ్‌స్క్రిప్షన్ కోసం శుక్రవారం, జూన్ 21, 2024న తెరవబడింది ఈ ఆఫర్ జూన్ 25, 2024 మంగళవారంతో ముగుస్తుంది. పెట్టుబడిదారులు కనీసం 40 ఈక్విటీ షేర్‌ల కోసం వేలం వేయవచ్చు ఆ తర్వాత 40 ఈక్విటీ షేర్ల గుణిజాలు. రూ. 200 కోట్ల వరకు తాజా ఇష్యూ మరియు ప్రమోటర్ మరియు ఇన్వెస్టర్ సెల్లింగ్ షేర్‌హోల్డర్‌ల ద్వారా 9.13 మిలియన్ల వరకు ఆఫర్ ఫర్ సేల్ ఉంటుంది. డిసెంబర్ 31, 2023 నాటికి, కంపెనీ మా కస్టమర్‌లకు బహుళ కేటలాగ్‌లు, డిజైన్‌లు, కాన్ఫిగరేషన్‌లు 10 విభిన్న రకాలు మరియు 300 కంటే ఎక్కువ రంగులతో కూడిన లెదర్‌లు మరియు ఫ్యాబ్రిక్‌లలో ఉత్పత్తులను ఎంచుకునే అవకాశాన్ని అందించింది. 2022 ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలోని గృహోపకరణాల విభాగంలో రాబడి పరంగా స్టాన్లీ నాల్గవ స్థానాన్ని కలిగి ఉంది మరియు సూపర్-ప్రీమియం మరియు లగ్జరీ ఫర్నిచర్ విభాగంలోకి ప్రవేశించిన ప్రారంభ భారతీయ కంపెనీలలో ఒకటిగా నిలుస్తుంది మరియు ఇది పనిచేస్తున్న కొన్ని భారతీయ కంపెనీలలో ఒకటి. దాని బహుళ బ్రాండ్‌ల ద్వారా సూపర్-ప్రీమియం, లగ్జరీ మరియు అల్ట్రా-లగ్జరీతో సహా వివిధ ధరల వర్గాలలో. సంవత్సరాలుగా, బ్రాండ్ అమ్మకాల-కేంద్రీకృత మోడల్ నుండి డిజైన్-లీడ్ ఆపరేషన్‌గా అభివృద్ధి చెందింది మరియు గృహ పరిష్కారాల యొక్క సమగ్ర ప్రొవైడర్‌గా మారింది. సోఫాలు, చేతులకుర్చీలు, కిచెన్ క్యాబినెట్‌లు, పడకలు, పరుపులు మరియు దిండ్లు వంటి అనేక రకాల గృహ పరిష్కారాలను అందించే ఏకైక సూపర్-ప్రీమియం మరియు లగ్జరీ భారతీయ బ్రాండ్‌గా ఇది నిలుస్తుంది. కంపెనీ ఎలక్ట్రానిక్ సిటీ మరియు బొమ్మసాంద్ర జిగాని లింక్ రోడ్, బెంగళూరు, కర్ణాటకలో ఉన్న రెండు తయారీ కేంద్రాలను నిర్వహిస్తోంది. దాని అంతర్గత తయారీ నైపుణ్యం మరియు దాని రిటైలింగ్ మోడల్ దాని భారతీయ మరియు విదేశీ సహచరుల నుండి వేరు చేస్తుంది డిసెంబర్ 31, 2023 నాటికి, ఇది 38 'కంపెనీ-యాజమాన్యం మరియు కంపెనీ-నిర్వహణ' స్టోర్‌లను నిర్వహించింది, అన్నీ బెంగళూరు, చెన్నై, న్యూఢిల్లీ, ముంబై మరియు హైదరాబాద్ వంటి ప్రధాన మెట్రో నగరాల్లో ఉన్నాయి.

# ఫెర్నాండెజ్ హాస్పిటల్- ఎల్.వి. ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ సంయుక్త భాగస్వామ్యంతో చిల్డ్రన్స్ ఐ క్లినిక్ ప్రారంభం



సోమాజిగూడ/మేజర్ న్యూస్: నగరంలోని నెక్లెస్ రోడ్ వేదికగా ఉన్నటువంటి ఫెర్నాండెజ్ హాస్పిటల్ క్లినిక్‌లో ఎల్‌వి ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్‌విపిఇఐ) భాగస్వామ్యంతో నూతనంగా చిల్డ్రన్స్ ఐ క్లినిక్‌ను ప్రారంభించినట్లు తెలిపింది. ఈ క్లినిక్‌లో అప్పుడే పుట్టిన శిశువు నుంచి 16 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సమగ్ర కంటి సంరక్షణ సేవలను అందిస్తుందనీ, ( ఎల్.వి.పి.ఈ.ఐ ) పీడియాట్రిక్ ఆప్తాల్మాలజీ బృందం ఆధ్వర్యంలో అంధత్వం నివారణ కోసం ప్రపంచ అరోగ్య సంస్థ కేంద్రంతో పాటు భారతదేశపు ప్రీమియర్ సమగ్ర కంటి ఆరోగ్య సేవలను అందిస్తుందన్నారు.

ఈ సందర్భంగా ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్ మాట్లాడుతూ, " పిల్లలు, నవజాత శిశువులకు సమగ్ర సంరక్షణ అందించడంలో కంటి సంరక్షణ కూడా ప్రధానమైనది. సాధారణ ఆరోగ్య తనిఖీలు లేదా టీకాల కోసం మమ్మల్ని సందర్శించినప్పుడు.. కంటి ఆరోగ్య పరిస్థితులను కూడా తనిఖీ చేయడం చాలా అవసరం. ఈ విధమైన సేవలను అందించడమే లక్ష్యంగా నూతన భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నామని" తెలిపారు.

ఎగ్జిక్యూటివ్ చైర్ డాక్టర్ ప్రశాంత్ గార్గ్ మాట్లాడుతూ., "మేము ఫెర్నాండెజ్‌తో కలిసి పిల్లల నేత్ర సంరక్షణకు సహకరించడానికి సంతోషిస్తున్నాము. సమాజానికి ప్రత్యేకమైన పీడియాట్రిక్ కంటి సంరక్షణ సేవలను అందించడానికి ఈ భాగస్వామ్యం దోహదపడుతుందని" అన్నారు.

ఈ నూతన క్లినిక్‌లో మెల్లకన్ను, కంటి అలెర్జీలు, ఇన్ఫెక్షన్లు, పుట్టుకతో వచ్చే కంటిశుక్లం, పుట్టుకతో వచ్చే గ్లాకోమా, రెటీనాతో సహా పిల్లలలో వివిధ కంటి ఆరోగ్య పరిస్థితులను పరీక్షించి, వ్యాధులను నిర్ధారించి వాటికి అవసరమైన చికిత్స అందిస్తుందనీ వైద్యులు తెలిపారు.

# విదేశీ కార్యకలాపాలను ప్రారంభించిన సెల్లెకోర్ గాడ్జెట్స్ లిమిటెడ్

CELLECOR
EXPANDING POSSIBILITIES

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్ భారతదేశపు డైనమిక్ ఎలక్ట్రానిక్స్ మరియు కన్స్యూమర్ డ్యూరబుల్స్ గూడ్స్ మార్కెట్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న అగ్రగామిగా ఉంది, సెల్లెకార్ గాడ్జెట్స్ హెచ్‌కె లిమిటెడ్ పేరుతో హాంకాంగ్‌లో తన పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక చొరవ, వృద్ధి కోసం కంపెనీ ప్రకటించిన బ్లూ ప్రింట్‌కు అనుగుణంగా, దాని సరఫరా గొలుసు సామర్థ్యాలను మెరుగుపరచడంలో మరియు అందుబాటులో ఉన్న ఏవైనా అవకాశాలను స్వాధీనం చేసుకోవడంలో కంపెనీ నిబద్ధతను చెబుతుందని తెలిపారు. ఆసియా ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు గేట్‌వేగా పిలువబడే హాంకాంగ్‌లో వ్యూహాత్మకంగా ఉన్న ఈ కొత్త అనుబంధ సంస్థ సెల్లెకార్ గాడ్జెట్‌ల యొక్క క్లిష్టమైన భాగాలు మరియు కార్యాచరణ కార్యకలాపాల సేకరణకు మరియు హాంకాంగ్ యొక్క బలమైన లాజిస్టికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మరియు వ్యాపార-స్నేహపూర్వక వాతావరణంతో కీలకమైన కేంద్రంగా పనిచేస్తుంది. కంపెనీ తన సరఫరా గొలుసు సామర్థ్యాలను మరింత ఆప్టిమైజ్ చేయడం మరియు వినూత్నమైన, అధిక-నాణ్యత ఖర్చుతో కూడిన ఉత్పత్తులను తన వినియోగదారులకు అందించడంలో పోటీతత్వాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుందనీ తెలిపారు. "హాంకాంగ్‌లో మా పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థను స్థాపించడానికి మేము సంతోషిస్తున్నాము, ఇది ఎలక్ట్రానిక్స్ మరియు కన్స్యూమర్ డ్యూరబుల్స్ గూడ్స్ మార్కెట్ యొక్క అభివృద్ధి చెందుతున్న డిమాండ్‌లను తీర్చగల మా సామర్థ్యాన్ని మెరుగుపరిచే చర్య" అని సెల్లెకార్ గాడ్జెట్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ రవి అగర్వాల్ అన్నారు. "ఈ విస్తరణ మమ్మల్ని కీలక సరఫరాదారులు మరియు భాగస్వాములకు దగ్గరగా ఉంచుతుంది, కార్యాచరణ నైపుణ్యం మరియు కస్టమర్ సంతృప్తికి మా నిబద్ధతను తెలుపుతుందన్నారు.


# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : తెలంగాణా జాతి పిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా నిజాంపేట్ లోని రాజీవ్ గృహకల్పలో గల ప్రొ.జయశంకర్ విగ్రహానికి, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తుది శ్వాస వరకు పోరాడిన మహాయోధుడు, తెలంగాణా జాతిపిత ప్రొపెసర్ జయశంకర్ అని అన్నారు. తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేసి ఆజన్మ బ్రహ్మచారిగా జీవించారన్నారు. ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డి పట్టా పొంది, ప్రిన్సిపాల్గా, రిజిస్ట్రార్గా పనిచేసి కాకతీయ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ వరకు ఉన్నత పదవులు పొందారన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలోనూ, అంతకు ముందు నాన్ ముల్కీ ఉద్యమంలో, సాంబార్- ఇడ్లీ గోబ్యాక్ ఉద్యమంలో పాల్గొన్నారని, తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఏర్పాటులో కె.చంద్రశేఖరరావుకు సలహాదారుగా, మార్గదర్శిగా వెన్నంటి నిలిచారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై పలు పుస్తకాలు రచించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కళ్ళారా చూడాలని తరుచుగా చెప్పే జయశంకర్ 2011 జూన్ 21న ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ముందే మరణించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 31, 33వ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, ముత్యాలు, నాయకులు దశరథ్, స్థానిక నాయకులు ఖలీల్, చుక్క వెంకటేష్, శ్రీను, తొంటా చందు, స్థానిక నాయకురాలు నర్మదా, స్వర్ణ కుమారి, సరస్వతి, మంజుల, వెంకటమ్మ, అన్నపూర్ణ, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్య జీవితంలో యోగా భాగం కావాలి

## • యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం • కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమనిషి నిత్య జీవితంలో యోగా ఒక భాగం కావాలని, సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతో అవసరమని బిఎన్రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్కాలనీ రాజీవ్ గాంధీ పార్క్లో నిర్వహించిన యోగా దినోత్సవ వేడుకల్లో కార్పోరేటర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రపంచ వ్యాప్తంగా జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నప్పటికి భారత దేశంలో యోగాకు భారత ప్రధాని నరేంద్రమోడీ చాలా విశిష్టమైన స్థానాన్ని కల్పించార న్నారు. యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వీటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడం కోసమే అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవాలని చెబుతున్నారని వివరించారు. యోగా అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస, వ్యాయామాలతో కూడుకొని, మనుషులతో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆంధోళన తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరికి అంతర్జాతీయ యోగా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజీవ్గాంధీ పార్క్ వాకర్స్ అసోసియేషన్ యోగా గురువు వెంకట్రావు, అధ్యక్షులు ఉపేందర్రెడ్డి, సెక్రటరీ యం.కె. గౌడ్, ట్రెజరర్ అశోక్, సెక్రటరీ రవీందర్రెడ్డి, సభ్యులు అనంతరెడ్డి, శ్రీశైలం, హనుమంత్, శ్రీనివాస్, ఓంరెడ్డి, శ్రీకాంత్, రాజేష్, ప్రభాకర్రెడ్డి, శేఖర్, దర్శన్, రవికుమార్, దామోదర్రెడ్డి, వెంకట్రెడ్డి, భాస్కర్రెడ్డి, కిరణ్, శ్రీనివాస్రెడ్డి, అమరావతి, కృష్ణారావు, పుల్లారావు, ముత్యాలు, యాదగిరిగౌడ్, రాజేందర్రెడ్డి, బిజెపి నాయకులు విష్ణువర్ధన్రావు, జిల్లా అధికార ప్రతినిధి శరత్కుమార్, డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్డడెఘ్ల, నాయకులు శంకరయ్యగౌడ్, జైపాల్రెడ్డి, రాములు, శ్రీనివాస్శర్మ, సంగమేశ్వర్, వెంకట్రెడ్డి, ఉమాశంకర్, దుర్గాప్రసాద్, యోచనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ సభలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : షాపూర్ నగర్ ఎం జె గార్డెన్ లో జరిగిన విజయోత్సవ సభలో ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎంపీ ఈటెల రాజేందర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఉద్దేశించి మాట్లాడుతూ ఇక ముందు కూడా అభివృద్ధి కార్యక్రమాలు వారితో కలిసి రావాలని తెలియజేశారు. ఎలాంటి ప్రజా సమస్యలున్న తమ ముందుకు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి పార్టీ అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ,



సంఘీ మహేష్ మాదిగ, గడ్డం కురుమయ్య, కనుమూరి కురుమయ్య, మహిళా నాయకురాలు నడిమి దొడ్డి సలోని, అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో మనసుకి ఆనందం కలుగుతుంది : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : యోగాతో మనసుకి ఆనందం కలుగుతుందని, ఇది శరీరాన్ని బలంగా చేయడమే కాకుండా అనేక సమస్యల్ని దూరం చేస్తుందని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కమిషనర్ రామకృష్ణారావుతో కలసి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమ్యూనిటీ హాల్ లో ప్రగతి యోగ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యోగా శిబిరంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యోగా అనేది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సాధనను సాధించడానికి పురాతన మార్గమని అన్నారు. ప్రధానంగా భారతదేశంలో 'యోగ' అనే పదం సంస్కృతం నుండి ఉద్భవించిందన్నారు. యోగా అనేది మనిషి తన మనస్సు, శరీరం, ఆత్మను ఒకచోట చేర్చడానికి ప్రయత్నించే ప్రక్రియని, అందరూ ప్రతీ రోజు యోగ చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్, సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి, ప్రగతి యోగ సెంటర్ మాస్టర్ మాటం మల్లేష్, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రధానంగా అంతర్జాతీయ యోగా డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేటలోని వెల్నెస్ జిమ్లో ఆరోగ్య అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం ఆదర్శ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు భారతి చలసాని మాట్లాడుతూ ఆరోగ్యం అన్నింటికంటే ముఖ్యమని, యోగా అనేది మనస్సు, శరీరం యొక్క ఐక్యతను ప్రతిబింబించే గొప్ప సాంస్కృతిక సంప్రదాయం అని అన్నారు. ఆరోగ్యం, ఆనందం సంపూర్ణ శ్రేయస్సును ప్రోత్సహిస్తుందని అన్నారు. ఇది అన్ని వయస్సుల, నేపథ్యాల ప్రజలను వారి రోజువారీ జీవితంలో యోగాను చేర్చడానికి ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు భారతి చలసాని, ప్రధాన కార్యదర్శి శ్రీలత గూడూరు, ఉపాధ్యక్షురాలు పద్మకాంతి పరిమి తదితరులు పాల్గొన్నారు.

## ఉందా బజార్ శ్రీ సిద్ధిబుద్ధి ఆలయంలో 17 వ వార్షిక బ్రహ్మోత్సవాలు

చార్మినార్, మేజర్ న్యూస్: పాతబస్తీ దూద్బౌలి, ఉందాబజార్ శ్రీ సిద్ధిబుద్ధి సమేత లక్ష్మి గణపతి, శ్రీ సీతారామ వీరాంజనేయస్వామి దేవస్థానముల 17 వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మహేశ్వరం శ్రీనివాస చారి తెలిపారు. యాజ్ఞిక స్వామీ అలంకార బ్రహ్మ శ్రీ శృంగారం అత్రేయచార్యస్వామీ వారి ఆధ్వర్యంలో ఈనెల 22 శనివారం నుండి 26 వతేది బుధవారం వరకు ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శనివారం తొలిరోజు శ్రీ గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, ఋత్విక్ వరణం, అంకురారోపణ పూజా కార్యక్రమాలుంటాయని ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య శర్మ, దేవాలయ ధార్మిక సలహాదారులు చల్లా మల్లికార్జున శర్మ సమక్షంలో వేద పండితుల ద్వారా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మహేశ్వరం శ్రీనివాస్చారి కోరారు.

## గీతమ్లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. 'మహిళా సాధికారత కోసం యోగా' అని ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ఎన్ సీసి క్యాడెట్లు, విద్యార్థులు,అధ్యాపకులు,సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. తొలుత, గీతం హైదరాబాద్ ప్రొ వెస్ట్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, హాస్పిటాలిటీ డిప్యూటీ డైరెక్టర్ అంబికా ఫిలిప్ ప్రసంగంతో ఈ వేడుకలు ప్రారంభమయ్యాయి. యోగ సాధన వల్ల కలిగే ప్రయోజనాలను వారు నొక్కి చెప్పారు. యోగా సాధారణ అభ్యాసం ఒత్తిడిని అధిగమించడంలో సహాయ పడడంతో పాటు, ఆరోగ్యకరమైన శరీరం, మనస్సుకు ఎలా దారితీస్తుందో వారు వివరించారు. ఇతర ఔత్సాహిక సాధకులతో కలిసి ప్రొఫెసర్ రావు, ఫిలిప్ ఇద్దరూ యోగా సాధనలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యోగా నిపుణుడు బాలకృష్ణ పాల్గొని యోగ సాధనను చేయించడం తో పాటు జీవితంలో యోగా శాస్త్రీయ ఔచిత్యం, ప్రాముఖ్యతలను సాధకులకు వివరించారు. ఈ వివరణలు పాల్గొనేవారికి అభ్యాసం గురించి లోతైన అవగాహనను పొందడంలో సహాయప డ్డాయి. ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గీతం స్పోర్ట్స్, స్టూడెంట్ లైఫ్ డైరెక్టరేట్లు ఎన్ సీసి యూనిట్ సమన్వయంతో నిర్వహించాయి. విద్యార్థులు,సిబ్బంది సంపూర్ణ శ్రేయస్సును ప్రోత్సహించడంలో విశ్వవిద్యాలయం నిబద్ధతను ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

## ఏడు నెలల పెంచిన పెన్షన్ బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

● రూ.6,223 కోట్ల పెన్షన్ బకాయిలు పేరుకుపోయాయి ● డిసెంబర్ నెల నుంచే పెంచిన పెన్షన్లను చెల్లించాలి ● మహిళలకు ఫ్రీ బస్సును డిసెంబర్ నెలలోనే అమలుపరిచారు ● 6 గ్యారంటీలోనే వికలాంగులు ,వృద్ధులు, ఒంటరి మహిళల పెన్షన్ హామీ కూడా ఉంది ● పెన్షన్ బకాయిలను ముఖ్యమంత్రి ఎటు మళ్లించారో చెప్పాలి ● హామీలను నెరవేర్చడంలో చంద్రబాబు, కెసిఆర్ లే ముందు ● ఈనెల 25న అన్ని వికలాంగుల సంఘాలతో కలిపి రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహిస్తాం ● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మహిళల ఫ్రీ బస్సును డిసెంబర్ నెల నుంచి ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళల పెన్షన్లను అదే నెల నుంచి ఎందుకు చెల్లించడని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు నెలలుగా 6 గ్యారంటీలలోని పెంచిన పెన్షన్ హామీని నెరవేర్చకపోవడంతో రూ. 6223 కోట్లు బకాయిలుగా పేరుకుపోయాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం బషీర్బాగ్ దే శోద్ధారక భవనంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్పి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్యలతో కలిసి మంద కృష్ణ మాదిగ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీ మేరకు పెంచిన పెన్షన్ డబ్బులను ఏడు నెలలుగా ఎగ్గొడుతూ వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలకు తీరని ద్రోహం చేస్తున్నాడని ఆవేదన చెందారు. వృద్ధులు, వితంతువులు రాష్ట్రంలో 39,35,345 మంది ఉంటే వారికి నెలకు రెండు వేల చొప్పున రూ. 780 కోట్లు ప్రస్తుతం అందజేస్తున్నాడని అన్నాడు. పెంచిన హామీతో రూ. 1,550 కోట్లు నెలకు అవసరమని చెప్పారు. వికలాంగులు రాష్ట్రంలో ఐదు లక్షల కు పైగా ఉంటే వీరికి నెలకు రూ. 4వేల చొప్పున రూ. 204 కోట్లు అవసరం అన్నాడు. పెంచిన రెండువేల తో కలుపుకుంటే ప్రస్తుతం నెలకు మరో రూ.102 కోట్లు అదనంగా అవసరమని తెలిపారు. ఎన్నికల హామీ మేరకు పెంచిన పెన్షన్లకు నెలకు కేవలం రూ.714 కోట్లు మాత్రమే ఖర్చు అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన డిసెంబర్ నెల నుంచి నేటి వరకు ఏడు నెలలకు గాను రూ.6223 కోట్లు పెన్షన్ బకాయిలను చెల్లించాలని తెలిపారు. వీటిని చెల్లించకుండా ఈ బకాయిలను ఎటుమళ్లిస్తున్నాడో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రంలో చంద్రబాబు పెంచిన పెన్షన్లను ఏప్రిల్ నుంచే చెల్లిస్తామని ఈ నెలలో జీవో జారీ చేసిన విషయం కాంగ్రెస్ ప్రభుత్వం తెలుసుకోవాలని ధ్వజమెత్తారు. చంద్రబాబు, కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో మొదటి స్థానంలో ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎగ్గొట్టడంలో మొదటి స్థానంలో ఉన్నాడని ఎద్దేవా చేశారు. కనుక రేవంత్ రెడ్డి పెంచిన పెన్షన్లను డిసెంబర్ నెల నుంచి చెల్లించి వికలాంగులు, వృద్ధులు, ఒంటరి మహిళలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాణ స్వీకారం రోజున వికలాంగురాలైన కుమ్మరి రజినికి ఔట్సోర్సింగ్ ఉద్యోగం ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగంగా రాష్ట్ర ప్రజలను భ్రమింప చేశాడని చెప్పారు. కనుక డిసెంబర్ నెల నుంచి పెంచిన పెన్షన్లను అమలు చేయకపోతే ఎంఆర్పిఎస్ అండతో వికలాంగుల హక్కుల పోరాట సమితి మరో ఉద్యమానికి సిద్ధమవుతుందని ప్రకటించారు. ఈనెల 25న హైదరాబాదు నగరంలో అన్ని వికలాంగుల సంఘాలతో కలుపుకొని రాష్ట్ర కమిటీ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం త్వరలో అన్ని పార్టీలతో కలిపి రౌండ్ టేబుల్ సమావేశం సైతం నిర్వహించనున్నట్లు చెప్పారు. తమ ఉద్యమంతో రేవంత్ సర్కార్ భారీ మూల్యం చెల్లించుకొక తప్పదని మంద కృష్ణ మాదిగ హెచ్చరించారు. ఈ సమావేశంలో వీహెచ్పీఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు సామినేని భవాని చౌదరి, తెలంగాణ మహిళా అధ్యక్షురాలు పంతంగి మంగమ్మ, కోర్ కమిటీ చైర్మన్ ఎల్ గోపాల్ రావు, అంధే రాంబాబు, జాతీయ నాయకులు గరిగంటి రజిత, కొణిదల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ కళాశాల నిర్లక్ష్యానికి విద్యార్థి బలి

ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలి

బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు సాయికుమార్




వనస్థలిపురం,మేజర్న్యూస్ఃనారాయణ కళాశాల (కోహెడ) కళాశాలలో చదువుతున్న ఎంపిసి విద్యార్థి విద్యుత్ షాక్‌తో చనిపోవడం హేయమైన చర్య అని కార్పోరేట్ కళాశాలల్లో విద్యార్థులకు బద్రత కరువయిందనడానికి ఇదే నిదర్శనమని ఘటనపై పూర్తి విచారణ చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర నాయకులు సాయికుమార్ సూర్య వంశీ, బచ్చు రామక్రిష్ణ డిమాండ్ చేశారు. కళాశాలలో ఎంపిసి చదువుతున్న గిరీష్ అనే విద్యార్థి విద్యుత్ షాక్‌తో మృతి చెందడం భాదాకరమైన విషయమన్నారు. హాస్టల్‌లో దాదాపు 2 వేల మంది విద్యార్థులు ఉంటున్నారని, అక్కడ ఇద్దరు ప్రిన్సిపాల్స్ వార్డెన్‌లు, వాచ్‌మెన్‌లు చాలా మంది సిబ్బంది ఉండి కూడా ఇలాంటి దుర్ఘటన జరగడం బాదాకరమన్నారు. ఇది పూర్తిగా కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనమని సాయికుమార్ పేర్కొన్నారు. ఘటన స్థలంలో ఎటువంటి కంచె ఏర్పాటు లేక పోవడం, అక్కడ ఇద్దరు ప్రిన్సిపాల్స్‌లో ముగ్గురు వైస్ ప్రిన్సిప్సా, వార్డెన్లు, వాచ్‌మెన్లు ఉండి కూడా ఇలాంటి ఘటన చోటు చేసుకుందని ఇక్కడ ఎలాంటి రక్షణ వలయం లేక పోవడం కాలేజీ యొక్క నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుందన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం పూర్తి విచారణ చేపట్టి సిసి పుటేజీల ద్వారా పరిశీలనచేసి విద్యార్థి మృతికి కారణమైన యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, కళాశాల అనుమతిని వెంటనే రద్దు చేయాలని ఈ సందర్భంగా సాయికుమార్ సూర్యవంశి డిమాండ్ చేశారు.

## విద్యాశ్రీ హైస్కూల్‌లో నులి పురుగుల మాత్రల పంపిణీ కార్యక్రమం



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్న్యూస్ః జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పన్నీపురా యుపిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా. పూర్ణిమ ఆధ్వర్యంలో జియాగూడలోని విద్యాశ్రీ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు ప్రత్యేకంగా మాత్రలను వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఏ.ఎన్.ఎం.లు ఏ. అమ్మాజీ,దేవి,ఆషా, లావణ్య,ప్రమీలా తదితరులు పాల్గొని చిన్నారులకు,విద్యార్థులకు నులి పురుగుల మందును నోట్లో వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సునీతా శ్యామ్‌వేరా,టీచర్లు,బి.జె.పి. నేత దర్పల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్తీల్లో నులిపురుగుల మందు గురించి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

## సంజీవయ్య పార్క్ లో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలు

ముఖ్యఅతిథిగా యోగాలో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) :అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని, శుక్రవారం సంజీవయ్య పార్కులో నిర్వహించిన యోగా కార్యక్రమం లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ తో కలిసి పాల్గోన డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి . ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతు.. యోగాతో శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని వీటిపై అవగాహన పెంచుకోవడం కోసమే ప్రతి ఒక్కరూ ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవాలని. యోగ అంటే కేవలం శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని, మనుషులలో ఉన్నటువంటి ఒత్తిడిని, ఆందోళనను తగ్గించి, వారిని నిరాశ, నిస్పృహల నుండి బయటకు తీసుకురావడానికి యోగ ఉపయోగపడుతుందనీ చేపారు.ఈ కార్యక్రమానికి ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా జెడ్.చొంగ్తు , ఐ ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మోతే శోభన్ రెడ్డి , సినీ నటి కుమారి కౌముది , ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాజపా నాయకులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ మేడిబావి శాఖా మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొనియోగా కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు సారంగపాణి, కృష్ణమూర్తి, అంబాల రాజేశ్వర్ రావు, ఆర్ఎస్ఎస్ సురేందర్, సురేష్ ముదిరాజ్.

## యుపిఎస్సీ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి–జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః జూన్,21వ తేదినుంచి 23వ తేదివరకు నిర్వహించే యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఇండియన్ ఏకనామిక్ సర్వీస్–2024 పరీక్షను యుపిఎస్సీజారీ చేసిన సూచనల మేరకు ప్రశాంతంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టరు పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపిఎస్సీ ఢిల్లీవారు జూన్,21వ తేదినుంచి,జూన్,23వ తేదివరకు హైదరాబాద్‌లో ఏన్నుకునన నాలుగు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారని,వాటిలో ఏకనామిక్స్ సర్వీసెస్,కంబైండ్ జియో సైంటిస్ట్,ఇంజనీరింగ్ సర్వీసెస్ పరీక్షలు ఉన్నాయన్నారు. ఈ పరీక్షల కేంద్రాలు మెహిదీపట్నంలోని శ్రీ అరవిందో జూనియర్ కాలేజీ,దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయి చైతన్య జూనియర్ కాలేజీ పిల్లర్ నెం.1517,హిమాయత్‌నగర్‌లోని శాంతి టి.వి.ఎస్.. షోరూమ్‌లోగల న్యూ చైతన్య జూనియర్ కాలేజీ,దిల్‌సుఖ్‌నగర్‌లోని ఐడియల్ జూనియర్ కాలేజీ వెనుక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాల్లో తగిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని,పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని,పరీక్ష కేంద్రాల సూపర్‌వైజర్లుగా సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ ఉంటారని, 4 పరీక్ష కేంద్రాలకు లోకల్ ఇన్‌స్పెంగ్ అధికారులు,2 రూట్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి, కళాశాల ప్రిన్సిపాల్,లోకల్ ఇన్‌స్పెక్టింగ్ అధికారులు, రూట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



రహ్మత్‌నగర్... నగర మేయర్ గద్వాల విజయ లక్ష్మీ జన్మదినమును పురస్కరించుకొని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి శుక్రవారం మేయర్ కార్యాలయంలో విజయ లక్ష్మీకి నోట్‌బుక్స్ అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఏసీబీ వలలో న్యాల్కల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్

## 70 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు



న్యాల్కల్, మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న సంఘం దుర్గయ్య ను శుక్రవారం ఓ రైతు నుంచి 70 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హాండ్ గా పట్టుకొని అరెస్ట్ చేశారు. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం న్యాల్కల్ మండలం గణేష్ పూర్ గ్రామానికి చెందిన హిప్పర్గావ్ మల్లప్పకు గతంలో ప్రభుత్వం 2.36 ఎకరాల భూమిని అసైన్మెంట్ చేసింది. అట్టి భూమి నింజ్ పరిధిలోకి వచ్చింది. ఆ భూమికి నష్టపరిహారం ఇప్పించేందుకు దుర్గయ్య లక్ష రూపాయలు డిమాండ్ చేశారు. తొందరగా నష్టపరిహారం ఇప్పించాలని మల్లప్ప ఈనెల 11వ తేదీన దుర్గయ్య కు 30 వేల రూపాయలు ఇచ్చారు. ఇంకా 70 వేల రూపాయలు ఇస్తేనే నష్టపరిహారానికి సంబంధించిన చెక్కును ఇప్పిస్తానని దుర్గయ్య డిమాండ్ చేశారు. పెద్ద మొత్తంలో లంచం అడుగుతుం డడంతో మల్లప్ప ఈనెల 14వ తేదీన ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. వారి సూచన మేరకు శుక్రవారం 70 వేల రూపాయలను దుర్గయ్య కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని రెడ్ హ్యాండ్ గా పట్టుకు న్నారు. అతని నుంచి 70 వేల రూపాయలు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.

# అతి తక్కువ ధరకే డిజైనర్ దుస్తులు...

## బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 1 లో ఎత్నిక్ మహారాజా బ్రైడల్ స్టూడియో ప్రారంభం,



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ ఎత్నిక్ మహారాజా బ్రైడల్ స్టూడియో నగరంలోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్ లో రాజ్యసభ మెంబర్ అనిల్ కుమార్ యాదవ్ టీప్రీస్ ప్రెసిడెంట్ ఫహీం క్కురేశ్ కలిసి ప్రారంభించారు. డిజైనర్ దుస్తులుకు ఇవుడు చాలా డిమాండ్ ఉంది అని అకేషన్ ఏది అయిన డిజైనర్ కలెక్షన్స్ ఎక్కువ గా వాడుతున్నారు అనీల్ కుమార్ యాదవ్ అని అన్నారు. ఎత్నిక్ మహారాజా స్టూడియో నిర్వహకులు రాజు, వికాస్ మాట్లాడుతూ డిజైనర్ దుస్తులు చేయడం లో చాలా అనుభవం ఉంది మా దగ్గర 200 వందల మంది దాకా వర్క్ చేస్తారు. హైదరాబాద్ లో చాలా పెద్ద పెద్ద బోటిక్ వాళ్ళకి మేము సప్లయ్ చేస్తాము. మీరు ఒక డిజైనర్ డ్రెస్ 50,000 ఉంటే మా దగ్గర మీకు 20,000 కె వస్తుంది అని మంచి నాణ్యత ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. ఫ్యాషన్ వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా, అందుబాటైన ధరలో మరియు తాము చెలించిన ధరకు అత్యఅధిక విలువని కలిగి ఉంది. కస్టమర్లు సంతృాఎప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్ వేర్, మేన్స్ వేర్, కిడ్స్ వేర్ మరియు ఫ్యాషన్ యాక్సరీస్ కోసం విలక్షణమైన ప్రత్యేక గొప్ప షాపింగ్ అనుభవం అందిస్తుంది అని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేబీ విష్ణు చేతన, సంగీత, మోహన్, సాయి తేజస్వి పాల్గొన్నారు.

# ఘనంగా ఐకాన్ స్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం





విజయవాడ, మేజర్ న్యూస్ : విజయవాడ ఏలూరు రోడ్ లోని ఐకాన్ స్కూల్ నందు జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ ప్రకారము పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవం జరిపారు. ప్రపంచ యోగా దినోత్సవం 2015 లో భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలువునిచ్చిన తరువాత ప్రతి సంవత్సరం జూన్ 21న ఇంటర్నేషనల్ యోగా డే గా జరువుకోవాలని ఐరాస నిర్ణయించింది. ఏడాది మొత్తం మీద పగటి వూట ఎక్కువగా ఉండే జూన్ 20, 21, 22 తేదీల్లో మాత్రమే. ఈ మూడు రోజుల మధ్య రోజైన జూన్ 21 ను యోగ డే గా ప్రధాని మోడీ ఎంపిక చేశారు.యోగా గురువు అయినటువంటి తాతోలు శివ సుబ్రహ్మణ్యం వివిధ రకాల యోగ ఆసనాలను శిష్యులు, విద్యార్థులచే చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా ఒక వ్యక్తి తండ్రిలా రక్షించే ధైర్యం, తల్లి కలిగి ఉన్న క్షమాపణ, శాశ్వత స్నేహితుడిగా మారే మానసిక ప్రశాంతత వంటి కొన్ని మంచి లక్షణాలను అలవర్చుకోవచ్చని, క్రమం తప్పకుండా యోగాభ్యాసం చేయడం ద్వారా నిత్యం ఆరోగ్య వంతులుగా ఉంటారని, మానసిక ఉల్లాసం కలుగుతుందని, చేసే పనిలో నిబద్ధత పెరుగుతుందని, జ్ఞానం పెరిగి ఎంతో ఉత్తేజంతో ఉన్నత శిఖరాలకు చేరుకోడానికి నిత్య యోగా ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులకు నిత్య యోగా ఎంతో అవసరమని విద్యార్థులకు,తల్లిదండ్రులకు, శిష్యులకు వివరించారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ ఉచిత యోగా శిక్షణనిస్తూ ఎంతోమందిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దుతున్న యోగా గురువు తాతోలు శివ సుబ్రహ్మణ్యం ను విజయవాడ ఈస్ట్, భారత్ వికాస్ పరిషత్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షులు పొదిలే నాగవసంత కుమార్, సెక్రటరీ నాగిశెట్టి జ్యోతి, ఫైనాన్స్ సెక్రటరీ గుండవు హరీష్ ల చేతులమీదుగా వారిని ఘనంగా సత్కరించి , యోగా డే గుర్తుగా జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శిష్యులు, విద్యార్థులు తమ ఉచిత యోగా గురువు తాతోలు శివ సుబ్రహ్మణ్యం,సతీమణి దేవి స్వరూప దంపతులను ఘనంగా సత్కరించి, అందరికీ ఫలహారాలు అందించారు.

# 'మహాశూన్యం'కవిత్వం ఆవిష్కరణ..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః డా.దీర్ఘాసి విజయభాస్కర్ రచించిన 'మహాశూన్యం' కావ్య ఆవిష్కరణసభ రవీంద్రభారతిలో యువకళావాహని సంస్థ అధ్యక్షులు లంకా లక్ష్మీనారాయణ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.తెలుగు,ఇంగ్లీషు అనువాదం పుస్తకాలను ఆవిష్కరించారు.రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీ రమణాచారి, డా.ఓలేటి పార్వతీశం, పి.రజనీకుమారి, గుడిపాటి, రాచకొండ అరుణ రవికుమార్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సినీసంగీత విభావరిని నిర్వహించారు.

# అల్లాపూర్ డివిజన్‌లో ప్రొఫెసర్ జయశంకర్ 13వ వర్ధంతి వేడుకలు





అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్ నగర్ ఆటో స్టాండ్ వద్ద ఈరోజు ప్రొఫెసర్ జయశంకర్ సార్ గారి వర్ధంతి సందర్భంగా కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ గారి ఆదేశాల మేరకు అల్లాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ వీర రెడ్డి, గారి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, మహిళలతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ 13వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధనే జీవిత లక్ష్యంగా ఉద్యమానికి దశదిశగా, తెలంగాణ సమాజాన్ని ఐక్యం చేసి, జాతిని జాగృాఎత పరిచి ప్రజల హృాఎదయ విజేతగా నిలిచిన నేతగా తెలంగాణ స్వరాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణదిగా జీవించిన స్వర్గీయ ప్రొఫెసర్ జయశంకర్ సార్ 13వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు లింగాల ఐలయ్య, కూకట్పల్లి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు నాగుల సత్యం, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, జ్ఞానేశ్వర్, టిఆర్ఎస్ రాజు, సి బ్రహ్మం, సాంబయ్య, సంపత్ రెడ్డి, రోనంకి జగన్నాథం, మాధవాచారి, రామ్ రెడ్డి, నరసింహ, సంజీవ, కమ్మరి శ్రీనివాస్, రాము యాదవ్, శ్యామ్ సుందర్ రెడ్డి, రాజయ్య, యోగి రాజు, కేశవరావు, శ్రీనివాస్ రెడ్డి, కళ్యాణ్ నాయక్, కమల్ వాసన్, మల్లికార్జున్, సత్యమ్మ, సైదమ్మ, రేవతి, పర్వీన్ సుల్తానా, లక్ష్మి, శమా తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

## వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆరోగ్య పరిరక్షణ కోసం యోగా ఎంతో అవసరమని ప్రతినిత్యం యోగా కోసం గంట సమయం తప్పని సరిగా కెటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వన స్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎఫ్‌సిఐ కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతార్జాతీయ యోగా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని యోగా విశిష్టతను వివరించారు. మారుతున్న జీవన ప్రమాణాలకు అనుగుణంగా మనిషి జీవన శైలిలో మార్పు రావాలన్నారు. ప్రతి నిత్యం వ్యాయామం, యోగా తో పాటు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌సిఐ కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : తూళ్ల వీరేందర్‌గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 21): యోగాతో సంపూర్ణమైన ఆరోగ్యం ఉంటామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మన్సాన్‌పల్లి చౌరస్తాలో జిల్లా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు టి యాధిష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ....మనిషి శరీరాన్ని రోగాలకు దూరం చేసేది యోగాని,మానసిక,శారీరక పటిష్టత యోగాతో సాధ్యమని,మనకున్న సమయంలో ప్రతిరోజూ కొంత సమయం యోగకు కేటాయించుకొని, మానసిక ఒత్తిడిని తగ్గించుకొని ఆరోగ్యవంతమైన జీవితం అనుభవించాలని అన్నారు..చిన్న,పెద్ద,ప్రతి ఒక్కరూ పలు యోగ ఆసనాలు చేయడం వల్ల మన శరీరానికి శక్తి రావడమే కాకుండా రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. యోగా ద్వారా సంపూర్ణమైన ఆరోగ్యం సంరక్షణ ఏకాగ్రత పెరిగేకొద్ది ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చని అది మనస్సును,ఆత్మను,శరీరాన్ని ఏకం చేసే మహోన్నతన సాధనం అని అందరూ ప్రతి రోజు ఈయొక్క యోగా ఆసనాలు అలవాటు చేసుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిద్దోజీ మాధవ చారి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు బస్వ పాపయ్య గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, ఎంపీటీసీలు కుండె వెంకటేశ్ ,పోతర్ల సుదర్శన్ యాదవ్ ,మాజీ సర్పంచ్‌లు శంకర్, శ్రీనివాస్, రఘుపతి గౌడ్ ,బీజేపీ సీనియర్ నాయకులు , యువ మోర్చా నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ యోగా డే సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని నిజాం కాలేజీ మైదానంలో శుక్రవారం ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో పాల్గొని యోగా సాధన చేస్తున్న జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు బరిగెల జ్ఞానేశ్వర్, బడుగు సతీష్, పొన్నాల శ్రీనివాస్ తదితరులు. **వెంగళరావునగర్, మేజర్‌న్యూస్:**

# ఉచిత విద్య-వైద్యం ప్రభుత్వాలు అమలు చెయ్యాలి : చిల్కమర్రి నర్సింహ్మ



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 21) : తెలంగాణ రాష్ట్రంలో భారతదేశ వ్యాప్తంగా వున్న విద్యా వ్యవస్థపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు చిల్కమర్రి నర్సింహ్మ తనదైన శైలిలో స్పందించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెభైఐదు ఏళ్లు గడుస్తున్నా... ఇప్పటికీ ప్రజలు దారిద్ర్యరేఖకు దిగున వున్నారంటే అది కేంద్రరాష్ట్ర ప్రభూత్వాలకు సిగ్గుచేటన్నారు. అంతర్జాతీయ స్థాయిలో అత్యంత దనవంతమై దేశం అని దేశవిదేశాల్లో మన పాలకులు ఊదర గొతున్నారు. ఇప్పటికీ పౌరసరఫరాల శాఖ తెల్ల రేసన్ కార్డు వ్యవస్థతో నిత్యావసర సరుకులు ప్రభూత్వం అందిస్తుదంటే మనం ఎక్కడున్నామో మన ఆర్థిక స్థితిగతులు ఎలావున్నాయో తెలుస్తుదన్నారు. నేడు దేశంలో విధ్యా వ్యవస్థ పూర్తిగా కార్పోరేటు చేతులోకి వెళ్లిపోయింది. సామాన్యునిని విధ్య ఒక అందని ద్రాక్షలా మారిపోతుంది. ప్రభూత్వ పాఠశాలలు వున్నా అందులో మౌళిక సదుపాయాలు, బోధనా వ్యవస్థ ప్రైవేటు కార్పోరేటుతో పోటీపడలేక పోవడం ప్రభూత్వాలకు సిగ్గుచేటన్నారు. విధ్య పౌరులందరికీ ప్రాధమి హక్కు అదికూడా పేదలకు అందకుండ చేస్తుంది గత ప్రధమాన ప్రభూత్వాల తప్పిదమేన్నారు. ప్రభూత్వ పాఠశాలల్లో బీఈడీతో అర్హులైన ఉపాధ్యాయ వ్యవస్థ వున్నా... ఎందుకు నాణ్యమైన విధ్య అందించలేక పోతున్నారో ప్రభూత్వాలు గమనించాలి. విద్యారంగంలో ప్రైవేటు బాగస్వామ్యాలను రద్దు చేయాలి అప్పుడు విధ్యావస్థ అందరికీ సమానంగా అందుతుదన్నారు. కేజీ నుంచి 12వ తరగతి వరకు ప్రైవేటుకు తావులేకుండ ప్రభూత్వ అదీనంలో నడిపించాలి. ప్రభూత్వ పాఠశాలలో టీచర్ల పిల్లలు, గ్రామ వార్డు స్థాయి నుండి దేశాధ్యక్షుల, ప్రభూత్వ అధికారుల పిలలు ప్రభూత్వ పాఠశాలల్లో చదవాలన్న కఠిన చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభూత్వాలు అమలు చేయ్యాలి. విధ్యా వ్యవస్థలో ప్రభూత్వ పెట్టుబడులు ఉపసంహారించుకోవాలి. ప్రైవేటు కార్పోరేటు పాఠశాలల యాజ మాన్యాలు విధ్యార్ధుల తల్లిదండ్రుల నుండి డొనేష్లు, ఫీజులనీ, పుస్తకాలనీ జలగలలాగ రక్తన్ని పీల్చుకుని తాగుతున్నారు. ప్రభూత్వ పాఠశాలల్లో లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటు వారి పిల్లలను పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పోరేటు పాఠవాలల్లో చేర్పిస్తారు. ఇదెక్కడి న్యాయం? ఈ పోటీ ప్రపంచంలో తమ పిల్లలు ఎక్కడ వెనక పడుతారోనని ఎంతకష్టమైనా ప్రైవేటు స్కూలకు తమ పిల్లను పంపిస్తున్నారు సామాన్యులు. దేశ ప్రజలకు నేడు ఉచాలు అవసరం లేదు కేవలం విధ్యా-వైద్యం మాత్రమే ప్రభూత్వాలు ఉచితంగా తారతమ్యం లేకుండా అందించాలి. దయచేసి భారత ప్రభూత్వంగానీ తెలంగాణ ప్రభూతంగానీ ప్రైవేటు దోపిడీనీ కఠిన నిబందనలతో నియంత్రించి 2005 విధ్యా హక్కు చట్టం ప్రకారం 25 శాతం ప్రైవేటు రంగంలో పేద విధ్యార్ధులకు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అతింగా ప్రభూత్వాలకు మనవి చేయునది ఏమనగా 12వ తరగతి వరకు ప్రభూత్వ అదీనంలోనే విధ్యవ్యవస్థ నడిచే విధంగా తక్షణం చర్యలు తీసుకోవాలని చిల్కమర్రి నర్సింహా డిమాండ్ చేశారు.

# దేవునికుంటలో అక్రమ కట్టడాలను కూల్చివేసిన ఆసిఫ్‌నగర్ మండల తహసీల్దార్ సిరిప్రగడ జ్యోతి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆసిఫ్‌నగర్ మండల పరిధి మిలన్ థియేటర్ చౌరస్తానుంచి విజయనగర్‌కాలనీకి వెళ్ళె ప్రదాన రోడ్డునగల దేవునికుంట శ్మశాన వాటిక ప్రాంతం సమీపంలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి ఆధ్వర్యంలో కూల్చివేతలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె దగ్గర ఉండి అక్రమ కట్టడాలను జె.సి.బి. మిషన్‌తో కూల్చి వేశారు. అక్రమ కట్టడాలకు పాల్పడేవారిని,కబ్జాదారులకు సహకరించేవారు ఏంతటివారైనా వదిలిపెట్టేది లేదని,వారిమీద కఠినంగా వ్యవహారించడ మేగాక,క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆమె హెచ్చరించారు. దేవునికుంట స్థలంలో ఇకనుంచి ఏవరైనా అక్రమంగా నిర్మాణాలు చేపడితే,వారిమీద కఠిన చర్యలు తప్పవని ఆమె చెప్పారు. ఈ కూల్చివేతల కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ డి. సునీల్‌కుమార్,ఆర్.ఐ. సురేష్ తోపాటు మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలాభివృద్ధికి కృషి : సునితాఆంధ్యానాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్ 21): మండలాభివృద్ధికి కృషి చేస్తామని ఇంచార్జీ ఎంపీపీ సునితాఆంధ్యానాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని కేసి తండా గ్రామంలో అంగన్వాడి, ద్వాక్రా భవనాలకు ప్రహరి గోడ బాత్ రూమ్ నిర్మాణాలకు మండల నిధులు 4.5లక్షల రూపాయాలతో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో. ,ప్రత్యేక అధికారి రోహిత్,మాజీ ఎంపీటీసీ భద్రునాయక్ మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ ,మాజీ వార్డ్ మెంబర్ స్వరూప రవీందర్ నాయక్ ,రాము నాయక్ ,డాక్యా,రాంచందర్ ,రెడ్డియా , శంకర్ నాయక్ , రాము నాయక్ , రెడ్య నాయక్,రాజు ,రవి, చంద్రియ, అంగన్వాడి టీచర్ జ్యోతి సెక్రటరీ మనోజ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : ఎంపీడీవో బాల శంకర్



మంచాల, మేజర్ న్యూస్ (జూన్ 21) : ప్రతి ఒక్కరూ యోగా చేస్తూ ఆహారపు అలవాట్లు మార్చుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో ఉండవచ్చని ఎంపీడీవో బాల శంకర్ అన్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యోగా ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. నేటి యాంత్రిక జీవితంలో మనిషి ఎన్నో ఒత్తిళ్లకు గురై శారీరక, మానసిక వ్యాధులకు లోనవుతున్నాడని అన్నారు. యోగాను జీవితంలో ఒక భాగం చేసుకుంటే వ్యాధుల బారిన పడకుండ ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో తేజ్‌సింగ్, జీవ వైవిధ్య మండలి జిల్లా కోఆర్డినేటర్ మనోహర్, ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి, ఎనర్జీ ఎస్ ఈసి విమల, టెక్నికల్ అసిస్టెంట్ మహేష్, పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, ఉపాధ్యాయులు సలీం, జగన్, రాజమల్లయ్య, తుల్జారాం, నారాయణ రెడ్డి, కేశవ రావు, మాజీ కోఆప్షన్ సభ్యులు అశ్వాల బాల్‌రాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ని శుక్రవారం రామకృ్ాఎష్ణ కాలనీ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కాలనీలో ఉన్న సమస్యలను ఆమెకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నూతన రోడ్లు,డ్రైనేజీ మంజూరు అయ్యాయని కాంట్రాక్టర్లకు కేటాయించిన అనంతరం పనులు ప్రారంభమవుతాయని కార్పొరేటర్ తెలిపారు ఈ కార్యక్రమం లో.కాలనీ ప్రెజిడెంట్ రాంపప్రసాద్ యాదవ్, ప్రధాన కార్యదశి అంకల రమేష్, వడ్డేపల్లి రమేష్,నాయకులు బాల్ రెడ్డి, ప్రభు గౌడ్, నరసింహ ,శామ్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో లేగదూడ మృతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 21): పశువుల షెడ్డులో కట్టేసి వుంచిన లేగదూడపై శుక్రవారం ఉదయం కుక్కలు దాడిచేసి హతమార్చినట్టు మాడ్గుల మండల కేంద్రానికి చెందిన పాడిరైతు జింకల లింగం వివరించాడు. తన పొలానికి సమీపంలోని పౌల్ట్రీ ఫారాల్లో మృతిచెందిన కోళ్ళతో పాటు వ్యర్థాలను బహిరంగప్రదేశాల్లో పడవేయడంతో వాటికి అలవాటుపడ్డ కుక్కలు తరుచూ గొర్రెలు, మేకలతో పాటు లేగదూడలపై దాడిచేసి హతమార్చుతున్నట్లు, గతంలో ఓ రైతుకు చెందిన గొర్రెలను కుక్కలు హతమార్చినట్లు ఆయన వివరించారు. వ్యర్థాలను బహిరంగప్రదేశాల్లో పడవేయవద్దని పౌల్ట్రీ ఫారాల నిర్వాహకులకు తెలిపినా పట్టించుకోవడం లేదని, తగిన చర్యలు చేపట్టి జీవాలు, పశువులు, లేగదూడలను సంరక్షించేలా చూడాలని కోరుతూ శుక్రవారం మాడ్గుల తహసీల్ధార్‌కు వినతిపత్రం అందజేసినట్లు బాధిత రైతు తెలిపారు.

# ‘మలి సంజ కెంజాయ’నవల ఆవిష్కరణ

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః అల్లూరి గౌరీలక్ష్మి రచించిన ‘మలిసంజ కెంజాయ’నవల ఆవిష్కరణసభ రవీంద్రభారతిలో నిర్వహించారు. రచయిత్రి డా.సి.భవాని, రచయిత సయ్యద్‌సలీం, హైమా భార్గవ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సరస్వతి కరవది, నండూరి సుందరానాగమణి,చెంగల్వల కామేశ్వరి, వాసా మీనాక్షి, జ్యోతి వలభోజు లు కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. వృద్ధుల సమస్యలపై రచయిత్రి ఈ నవల రాసారు. పురుషులకు కలిగే ఆదరణ, మహిళలకు రావడంలేదని, వంటరి వృద్ధ మహిళల పరిస్థితి మరింత దారుణమని రచయిత్రి పేర్కొన్నారు. ఆన్‌లైన్ మ్యాగ్జైన్ లో వచ్చిన ఈ నవలకు వచ్చిన ఆదరణకు స్పందించి పుస్తకంగా తీసుకువచ్చిన్నట్లు రచయిత్రి తెలిపారు.